## <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది. 04-04-2008 శుక్రవారం ఉదయం గం.10.30 ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది:27-03-2008.

సెక్రటరీ ఇన్‌ఛార్జి, విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/1 - ది.01-02-2008 శుక్రవారం ఉదయం గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ మరియు ది.04-03-2008 మంగళవారము ఉదయం గం.11-30 ని॥లకు జరిగిన ప్రత్యేక (బడ్జెట్) సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/2 - విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/3- ది.29-01-2008 తేది గల విద్యా విషయక ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.1/11లో ది.26-12-2007వ తేదీ వరకు జిల్లా పరిషత్ స్కూలు నుండి మన కార్పోరేషనునకు బదిలీ కోరుచు పెట్టుకొన్న 142 మంది టీచరుల దరఖాస్తులను పరిశీలించి వాటిలో 71 దరఖాస్తులను కౌన్సిల్ వారికి సిఫార్సు చేస్తూ, తదుపరి చర్య కొరకు ప్రభుత్వమునకు పంపవలసినదిగా తీర్మానించియున్నారు.

విద్యా కమిటీ వారు సూచించిన ప్రకారము సదరు 142 దరఖాస్తులను 71గా రివైజ్డు జాబితాను తయారు చేయడమైనది.

వారు సూచించిన 71 దరఖాస్తులను ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. 71 పేర్లు గల జాబితాను జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ3-35968/2003)

4/4- ది.30-01-2008 తేది గల ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానం నెం.7/62ను చదవడమైనది.

సదరు తీర్మానములు మాచవరం ఏరియాలో గల టిఎం.ఆర్.సి.ఎం.సి. హై స్కూలులో నూతనముగా నిర్మించబడిన ఆడిటోరియమునకు శ్రీ దాసరి నారాయణ శాస్త్రి గారు రూ.2,50,000/-లు విరాళముగా ఇచ్చియున్నారనియు, సదరు ఆడిటోరియమునకు "కీ॥ శే॥ శ్రీ దాసరి వెంకట గిరిధర్ కుమార్ మరియు దాసరి అవంతీల మందిరం" అని నామకరణం చేయవలసినదిగాను, మరియు వారి చిత్ర పటములను శిలా ఫలకమును ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానం చేస్తూ సిఫార్సు చేసియున్నారు.

ఇ.ఇ-III గారు తమ లేఖ నెం.2585/06, తేది.10-03-2008 ద్వారా శ్రీ దాసరి నారాయణరావు గారు రూ.2,50,000/-లు డి.డి.నెం.701311, తేది.21-10-2007 ఆంధ్రా బ్యాంకు ద్వారా చెల్లించిన సొమ్ము మన కార్పోరేషనులో బి.ఎ.నెం.1610, తేది.21-10-2007 ద్వారా జమ అయినట్లుగా తెలియచేసియున్నారు.

కావున ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు కమిటీ వారి తీర్మానము ప్రకారము, టి.ఎం.ఆర్.సి. ఎం.సి. హై స్కూలులో నిర్మించబడిన నూతన ఆడిటోరియమునకు, "కీ॥ శే॥ శ్రీ దాసరి వెంకట గిరిధర్ కుమార్ మరియు దాసరి అవంతీల మందిరం" అని నామకరణం చేయుచూ, వారి చిత్ర పటములను మరియు శిలా ఫలకములను సదరు ఆడిటోరియములో

ఏర్పాట్లు చేయుటకు తీసుకున్న ఆఫీసు వారి సూచనను ఆమోదించవలసినదిగా కౌన్సిలు వారిని కోరుతున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఈ్ఎసి.కె3-10638/2006)

5/5 - కేంద్ర ప్రభుత్వ మరియు ఐక్యరాజ్య సమితి అభివృద్ధి ప్రోగ్రామ్ ద్వారా ''పట్టణ భూకంప ప్రమాద నివారణ ప్రాజెక్టు'' (2002-2007), 2003వ సం.ము నుండి అమలులో వున్నది. ఈ పథకము 5 లక్షల పైబడిన జనాభా కలిగి భూకంపములు వచ్చు అవకాశములను చూపు భారత దేశ పటము నందలి జోన్-3, 4 మరియు 5 నందు వచ్చు నగరముల యందు అమలు చేయబడుచున్నది. విజయవాడ నగరము జోన్-3 నందు పడుట వలన, పథకము అమలులో గల 38 నగరములలో ఒకటిగా కలదు.

భూకంపముల వలన ప్రత్యక్షముగా ఏ విధమైన హానీ జరుగనప్పటికీ దాని ప్రభావము భవనముల మీద పడుట వలన దృఢత్వము మరియు స్థిరత్వము లేని భవనములు కూలి ప్రాణ,ఆస్థి నష్టములు జరుగు చుండును. దీని నివారణార్థము సురక్షితమైన భవన నిర్మాణముల నిమిత్తము డిజైన్‌లలో తగు జాగ్రత్తలు తీసుకొనుటకుగాను కొన్ని భూకంప నివారణా చర్యలు తీసుకొనవలసియున్నది. అందులకుగాను భారత ప్రభుత్వ హోం ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ వారు సురక్షిత భవన నిర్మాణములకు తగు సూచనలు తయారు చేయుటకుగాను సాంకేతిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసియున్నారు. ఈ కమిటీ వారు పలు సమావేశములు నిర్వహించి ప్రస్తుతము అమలులో గల బైలాలను సవరించుటకు మరియు క్రొత్త నిబంధనలను పొందు పరచుటకు సిఫార్సులు చేసియున్నారు. మన విజయవాడ నగరము జోన్-3 నందు రిచ్టర్ స్కేలుపై 5.5 నుండి 6.9 మ్యాగ్నిట్యూడ్‌తో ఉన్నందున భూకంప ప్రమాదాలకు అతీతముగా సురక్షిత భవన నిర్మాణములు చేపట్టవలెనన్న కొన్ని చేర్పులను ప్రస్తుత నిబంధనలకు చేయవలసియున్నది. ఇప్పటికే దేశములోని కొన్ని నగరముల యందు ఈ విధమైన సవరణలు చేయబడినవి.

యు.ఎన్.డి.పి., భారత ప్రభుత్వ హోం ఎఫైర్స్ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ (కమీషనర్ ఆఫ్ డిస్మాస్టర్ మేనేజ్‌మెంట్) వారి సూచనలు మేరకు ది.27-07-2007న విజయవాడ నగరము నందు టెక్నో లీగల్ రిజిమ్ సబ్-కమిటీ సమావేశము నిర్వహించబడినది. అందు విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు, విజయవాడ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు, వివిధ ఇంజనీరింగ్ కళాశాలల యందలి సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు మరియు యు.ఎన్.డి.పి. ప్రాజెక్టు తరపున సాంకేతిక నిపుణులు హాజరై ప్రస్తుతము అమలులో గల నిబంధనలకు కొన్ని చేర్పులు సూచించినారు. (జతపరచబడినది). భారత ప్రభుత్వ హోం ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ వారు భవన నిర్మాణ నిబంధనలలో (బైలా లలో) చేర్చుటకు సిఫార్సు చేయబడిన విషయములు :

1) భూకంప ప్రమాద నివారణ, తుఫాను ప్రమాద నివారణ, సాధారణ భవన రక్షణ చర్యలు నిమిత్తము బి.ఐ.ఎస్. కోడ్ పాటించవలయును.

2) స్ట్రక్చరల్ డిజైన్స్ ఆధారముగా నివేదికలు తయారు చేయవలయును.

3) స్ట్రక్చరల్ డిజైన్స్‌ను పునర్ సమీక్ష జరుపవలయును.

4) స్ట్రక్చరల్ డిజైన్స్ తనిఖీ చేయుటకు మరియు సరియైన ఫలితాలు సాధించుటకుగాను –

- ➢ స్ట్రక్చరల్ డిజైన్స్ స్మేఫ్టీ సర్టిఫికెట్ పొందవలయును.
- ➢ నిర్మాణ సమయము నందు తగు జాగ్రత్తలు పాటించవలయును.
- ➢ క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు మరియు సర్టిఫికెట్ పొందుట.
- ➢ తక్కువ ఖర్చు గల గృహ నిర్మాణములకు స్ట్రక్చరల్ అవసరాలు.
- ➢ నిర్మాణ సమయము నందు తనిఖీలు నిర్వహించి పూర్తి అయిన పిదప ఆక్యుపెన్సీ సర్టిఫికెట్స్ మంజూరు చేయుట.

5) ప్రకృతిపరమైన ప్రమాదాలు సంభవించు అవకాశము గల ప్రాంతములలో తీసుకొనవలసిన పరిరక్షణ చర్యలు.

6) ప్రొఫెషనల్స్ అనగా, స్ట్రక్చరల్ ఇంజనీర్స్, ఆర్కిటెక్ట్స్, బిల్డర్స్ మొదలగు వారు తగు ఫీజు మరియు డిపాజిట్ చెల్లించి నమోదు చేసుకొనవలసిన అవసరము కలదు.

కాగా రాష్ట్ర ప్రభుత్వము వారు ఇటీవల మన నగరము నందు భవన నిర్మాణ అనుమతులు పొందుటకు పాటించవలసిన నియమ నిబంధనలను జి.ఓ. నెం.678, ది.7-9-2007నందు మార్పులు చేసియున్నారు. సదరు ఉత్తర్వులలో 10 మీ. ఎత్తు దాటి నిర్మించదలచిన భవనముల యందు తీసుకొనవలసిన చర్యలను రూల్ 7.2 (ఎ) ii నందు ప్రత్యేకముగా పొందుపరచినారు. అందలి అంశములుపై సబ్-కమిటీ వారిచే సిఫార్సు చేయబడిన అంశములలో చాలా వరకు సరిపోవుచున్నవి. కానీ పూర్తి స్థాయిలోఅమలు జరుపవలెనన్న మరియు న్యాయపరమైన చిక్కులు ఎదురు కాకుండా ఉండుటకుగాను చట్టములో అనగా ''హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము''లోని భవన నిర్మాణ నిబంధనలు (బైలాలు) మార్పు చేయవలసియున్నది.

కావున పై ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ముందు తగు నిర్ణయము నిమిత్తము ఉంచడమైనది.
(పి.ఎం.యు.-టిపి/75160/07).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.317, తేది: 28-12-2008 మరియు తీర్మానము నెం.332, తేది:01-2-2008 నందు వాయిదా వేయడమైనది).

6/6- శ్రీ శిష్టా శ్రీరామ మూర్తి గారు ది. 26.11.2001నాటి తన అర్జీలో మహాత్మా గాంధి రోడ్డు ఫేజ్-1 రోడ్డు వెడల్పు చేయు సమయములో తనకు గల 108. చ.గ. లు స్థలములో 80.50 చ.గ.లు ఎఫెక్టు అయినందున, 2007వ సం.ము ఫిబ్రవరి నెలలో ఈ క్రింది షరతులతో అత్యంత విలువైన భూమిని కార్పోరేషనుకు యిచ్చుటకు అంగీకరించినారియూ.

1) స్ట్రక్చరల్ కాంపెన్సేషన్
2) ఎఫ్.ఎ.ఆర్. బాండ్
3) కుందావారి కండ్రిక యందు స్థలము కేటాయించుట.

కావున తనకు పై షరతుల ప్రకారముగా కండ్రికలో ప్లాట్లు ఎలాట్ చేసి రిజిస్ట్రేషన్ చేయగోరియున్నారు. వారు కోరిన విధముగా రూ. 1,45,927/-లు (స్ట్రక్చరల్ కాంపెన్సేషన్) చెల్లింపబడినది.

అందుపై శ్రీ యస్. శ్రీరామమూర్తి గారు పై షరతులతో కూడిన అంగీకారము యిచ్చినందున సదరు షరతులను అంగీకరించి యం.జి.రోడ్డు వెడల్పు నందు 85.50 చ.గ. అర్జీదారు స్థలమును తీసుకొని కండ్రిక ఎల్.పి. నెం. 1/88 నందు అర్జీదారు కోరిన విధముగా 6 ప్లాట్లు (ప్లాటు నెం.లు 2104 నుండి 2109 - 40 చ.గ. x 6 = 240 చ.గ.లు) ఇచ్చుటకు ప్రతిపాదనలు తయరుచేయడమైనది. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారము కేటాయించదలచిన స్థలము విలువ రూ. 2,16,000/-లు కాగా స్థల యజమాని రోడ్డు వెడల్పు చేయుటకు కార్పోరేషన్ వారికి ఇచ్చిన స్థలము విలువ రూ. 18,81,000/-లు. కావున మిగిలిన స్థలము విలువకు అనగా 75.69 చ.మీ. లకు ఎఫ్.ఎ.ఆర్. బాండు జారీ చేయుటకు ప్రతిపాదించబడినది.

కావున పై కారణముల దృష్ట్యా శ్రీ శిష్టా శ్రీరామమూర్తి గారికి కుందావారి కండ్రిక నందు ఎల్.పి. నెం. 1/88 నందలి ప్లాటు నెం. 2104 నుండి 2109 వరకూ అనగా 240 చ.గ.లు కార్పోరేషన్ వారికి చెందిన స్థలమును కేటాయించుటకు ప్రతిపాదనలు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.

పై విషయములను చర్చించిన పిదప స్థాయీ సంఘము వారు తమ తీర్మానము నెం. 375, ది. 25.1.2008న ఆమోదించియున్నారు. సదరు సమావేశము నందు హాజరైన గౌరవ 5వ వార్డు కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి కె.శ్రీదేవి గారు తమ డీసెంట్ నోట్ నందు శ్రీశిష్టా శ్రీరామమూర్తి అను వ్యక్తి ఎం.జి.రోడ్డు వెడల్పు చేసిన సంధర్భముగా స్థలము నష్టం జరిగినందులకు నష్టపరిహారం చెల్లించుటకు నగరపాలక సంస్థ

అధికారులు ఈ అంశము నందు సూచించిన కుందావారి కండ్రిక నందు ఎల్.పి. నెం. 1/88 నందలి స్థలము స్థానిక ప్రజలకు ఉపయోగపడు స్థలముగా ఉన్నందున ఆ స్థలము నష్టపరిహారముగా కేటాయించకుండా ఇతర ప్రాంతాలలో మరో స్థలము కేటాయించుటకు తగు చర్యలు చేపట్టి ఈ అంశము నందు సూచించిన స్థలమును నగరపాలక సంస్థ ప్రజాప్రయోజనాలకు ఉపయోగించాలని తెలిపియున్నారు.

అందుపై, శ్రీ శిష్టా శ్రీరామమూర్తి గారికి చెందిన అత్యంత విలువైన 85.50 చ.గ.ల స్థలము మహాత్మాగాంధీ రోడ్డు ఫేజ్-1 విస్తరణ సంధర్భముగా విజయవాడ నగరపాలక సంస్థ వారికి షరతులతో కూడిన అంగీకారముతో అప్పగించియున్నారు. సదరు స్థలము నందు విజయవాడ నగరపాలక సంస్థ వారు రోడ్డు విస్తరణ నిమిత్తము డ్రైన్ నిర్మాణము కూడా పూర్తిచేసియున్నారు. శ్రీ శిష్టా శ్రీరామమూర్తి గారికి చెందియున్న స్థలము విలువ మార్కెట్ రేటు ప్రకారము రూ. 18,81,000/-లు అయి వున్నది. కానీ విజయవాడ నగరపాలక సంస్థ వారు దానికి ప్రత్యామ్నాయముగా నగర శివారు ప్రాంతములోని కుందావారి కండ్రిక నందు యున్న విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇండ్ల స్థలము ఎల్.పి. నెం. 1/88 నందలి ప్లాటు నెం.లు 2104 నుండి 2109 వరకూ అనగా 240 చ.గ.లు కేటాయించుటపై విజయవాడ నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షను 148 (3) ననుసరించి ఏదైనా ఆస్థిని ధఖలు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదముతో ప్రభుత్వమునకు ప్రతిపాదన పంపవలసియున్నందున తగు నిర్ణయము కోరుచూ కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి2-62693/05).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.375, తేది: 04-02-2008 నందు వాయిదా వేయడమైనది).

7/7- పటమటలో గురునానక్ రోడ్డు నుండి పంట కాలువ రోడ్డు వరకూ ఫన్‌టైమ్ క్లబ్ నకు ప్రక్కగా మాస్టర్ ప్లాను లో ప్రతిపాదించబడియున్న 80 అడుగులు వెడల్పు గల రోడ్డు నందు ఇప్పటి వరకు నిర్మించబడియున్న రోడ్డును పంట కాలువ రోడ్డు వరకూ పొడిగించుటకు గాను పంటకాలువ జంక్షను వద్ద గల స్థల సేకరణ అవసరమై యున్నది. సదరు రోడ్డు కనెక్షనుకు అవసరమగు స్థలమును స్థల యజమానులైన శ్రీ మల్లినేని వెంకటేశ్వరరావు మరియు 8 మంది యితరుల నుండి సేకరించవలసియున్నది. సదరు స్థల యజమానులు తమకు గల 2050 చ.గ. స్థలము(234 X 80) నందు 520 చ.గ. స్థలము (234 X 20) ను ఉచితముగా ఇచ్చుటకు అంగీకరించియున్నారు. ఇంకనూ అవసరమగు 1566 చ.గ. స్థలము (234 X 60) ను వారి నుండి తీసుకొని అదే లొకాలిటీలో అంతే వైశాల్యము గల స్థలమును గుణదల, పటమట ప్రాంతముల లోని లే-అవుట్ ఖాళీ స్థలములను గుర్తించి, 80 అడుగులు రోడ్డు వెడల్పు చేయుటకు సేకరించబోవు స్థలమునకు ప్రత్యామ్నాయముగా స్థల యజమానులకు వారు వారియొక్క మిగిలిన 520 చ.గ.లు స్థలమును ఉచితముగా కార్పొరేషనుకు రిజిష్టరు చేసి యిచ్చు షరతును విధిస్తూ ప్రభుత్వము వారి అనుమతితో సదరు స్థల యజమానులకు బదలాయించుటకు ఇదివరలో కౌన్సిల్ వారి అనుమతి కొరకు ఉంచగా కౌన్సిల్ వారు తమ తీర్మానము నెం. 187, ది. 24.9.98 మరియు తీర్మానము నెం. 265, ది. 3.12.98 నందు ఆఫీసు ప్రతిపాదనను ఆమోదించియున్నారు.

అందుపై సదరు ప్రతిపాదనను ఆమోదము నిమిత్తము ప్రభుత్వము వారికి ఈ కార్యాలయము లేఖ తేది: 1.3.99 ద్వారా పంపడమైనది. అందుపై ప్రభుత్వము వారు తమ మెమో నెం. 6250/ఎన్1/99-1ఎం.ఏ. ది. 18-6-99లో ప్రజోపయోగములకు లే-అవుట్‌లలో ప్రతిపాదించబడిన స్థలములను ఇతరులకు యిచ్చుటలో కొన్ని న్యాయపరమైన చిక్కులు వున్నవనియూ, కావున ఈ క్రింది సూచనలు ప్రకారము చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

1) స్థల యజమానులకు స్థలమునకు చెల్లించవలసిన ఖరీదు చెల్లించి స్థలమును పొందుట.
2) ఇతర మునిసిపల్ స్థలములను (లే-అవుట్ ఓపెన్ స్పేస్‌లు కాకుండా) వ్యక్తుల నుండి తీసుకొనబడు స్థలమునకు సమానమైన మార్కెట్ రేటును నిర్ణయించి తీసుకొనుట.

అందుపై సదరు ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు స్థల యజమానులను రోడ్డుకు కావలసిన స్థలము రిజిస్ట్రేషను రేటు చ.గ.నకు రూ. 2200/-లు చొప్పున స్థలము యిచ్చు విషయములో అంగీకారము తెలియపరచవలసినదిగా ది. 30.8.99 నాటి ఈ కార్యాలయము లేఖ ద్వారా స్థల యజమానులను కోరడమైనది. కానీ సదరు స్థల యజమానులు పై ప్రతిపాదనను సమ్మతించక మరల ప్రభుత్వము వారికి ప్రతిపాదన పంపవలసినదిగా కోరియున్నారు. అట్లు ప్రభుత్వము వారికి మరల ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వము వారు వారి మెమో నెం. 6256/ఎన్1/99/3, ది. 14.3.2000 ద్వారా సదరు ప్రతిపాదనను అమోదింపక త్రిప్పి పంపియున్నారు.

కావున ప్రభుత్వము వారి నిర్ణయమును స్థల యజమానులకు తెలియజేస్తూ పై ఆఫీసు ప్రతిపాదనను అంగీకరించవలసినదిగా వారిని ఈ కార్యాలయము లేఖ ది. 28.11.2000 ద్వారా తుదిసారిగా కోరడమైనది.

సదరు స్థల యజమానులు ఈ కార్యాలయమునకు ది. 30.1.2001న వ్రాసిన లేఖలో గతములోనే తాము తమకు గల మొత్తము 2210 చ.గ.లు స్థలములో 80 అడుగులు రోడ్డునకు అవసరమగు స్థలము 2080 చ.గ. లలో 520 చ.గ.లు స్థలమును 80 అడుగులు మాస్టరు ప్లాను రోడ్డు నిర్మాణము నిమిత్తము ఉచితముగా యిచ్చుటకు అంగీకరించినామని మరియు 1560 చ.గ. నగరపాలక సంస్థ స్థలము మార్పిడి పద్దతి ద్వారా యిచ్చుటకు అంగీకరించినామని కానీ సదరు 1560 చ.గ.లు స్థలము చ.గ. ఒక్కింటికి రూ. 2200/-లు రేటు నిర్ణయించి స్వాధీనము చేసుకొనుటకు అంగీకారయోగ్యము కాదని చ.గ. రూ.5,000/-లు రేటు నిర్ణయించి మొత్తము స్థలము 2210 చ.గ.లు తీసుకొనవలసినదిగానూ (అందులో 130 చ.గ.లు స్థలము నగరపాలక సంస్థ వారికి 80 అడుగులు రోడ్డు నిర్మాణము నిమిత్తము అవసరము లేదు) లేదా అంతే స్థలము విలువనకు సరిపడు స్థలము కేటాయించవలసినదిగా కోరియున్నారు.

మరియు ది. 29.12.2000 గల లేఖలో స్థల యజమానులు వారికి వి.యం.సి. సిబారు డిస్నీ ల్యాండు ప్రక్కన గల నగరపాలక సంస్థ స్థలమును వారిచే నగరపాలక సంస్థ వారికి స్వాధీనము చేయబడు స్థలమునకు బదులుగా అంతే విలువ గల స్థలమును కేటాయించవలసినదిగా కోరియున్నారు.

కానీ నగరపాలక సంస్థ వారు పేద ప్రజల పునరావాసము నకు గాను చాలా కాలము క్రితము మాచవరం గ్రామములో 102 ఎకరములు సేకరించియున్నారు. దానిలో చాలా భాగము పేద ప్రజల ఇండ్ల నిర్మాణమునకు , రైల్వే వారికి యిచ్చుటకు డిస్నీ ల్యాండ్ వారికి కొంత భాగము కేటాయించుటకు సరిపోయినది. నగరపాలక సంస్థ ఇంకను పేద ప్రజల పునరావాసమునకు స్థల సేకరణ చేయవలసిన పరిస్థితి ప్రస్తుతము యున్నది.

అందుపై సదరు విషయము చాలా కాలము నుండి పెండింగులో యున్నందున మరియు కోర్టు వారి ఆదేశములు కూడా యున్నందున సదరు విషయమును పరిష్కరించుకొనుటకు స్థల యజమానులను సంప్రదింపులకు రావలసినదిగా ఈ కార్యాలయము లేఖ ది. 2.12.2006 నందు కోరడమైనది. అందుపై స్థల యజమానులు కమీషనర్ గారిని తమకు స్థలమునకు నష్ట పరిహారము కానీ లేక స్థలమునకు బదులుగా స్థలము గానీ యిప్పించవలసినదిగా మరలా కొరియున్నారు. అందుపై సదరు ఏరియా నందు ఖాళీ స్థలముల కొరకు పరిశీలన జరుపగా ఇటీవల ప్రభుత్వము వారు ఫన్టైం క్లబ్ రోడ్డుకు కలుపు 80'-0" వెడల్పు గల మాస్టర్ ప్లాను రోడ్డును డెలిట్ చేసి యున్నందున 3 రోడ్డు స్థలములు ఖాళీగా ఉన్నట్లు కనుగొనబడినదనిన్నీ వాటి విస్తీర్ణం

సైట్ - ఎ - 243.88 చ.మీ., సైట్ - బి - 305.64 చ.మీ., సైట్-సి-691.20 చ.మీ. (మొత్తము 1240.42 చ.మీ. లు లేక 1483.54 చ.గ.) స్థలము అందుబాటులో వచ్చియున్నదనియూ వాటిని ఫన్టైమ్స్ / పంట కాలువ రోడ్ల జంక్షన్ నందు గల స్థల యజమానులకు కేటాయింపు చేయు విషయములో వాటి వివరములు మరియు సదరు స్థలముల ప్లానులు రిలాక్సేషన్ వివరములు అనెగ్జరు నందు ఇస్తూ స్థాయీ సంఘము వారి ముందు తగు నిర్ణయము కోరుచూ ఉంచడమైనదనియూ.

అందుపై స్థాయీ సంఘము వారు తమ తీర్మానము నెం. 376, ది. 25.1.2008 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించగా

5వ వార్డు కమిటీ చైర్ పర్సన్ గారైన శ్రీమతి కె. శ్రీదేవి తమ డిస్సెంట్ నోట్ నందు శ్రీ మల్లినేని వెంకటేశ్వరరావు అను వ్యక్తికి ఫన్ టైమ్స్ పంటకాలువ రోడ్డు నిర్మాణము నిమిత్తము నష్టపోయిన స్థలమునకు ప్రత్యామ్నాయముగా నష్టపరిహారముగా స్థలము కేటాయించుటకు ఈ ఆంశము నందు పేర్కొన్న స్థలమును స్థాయీ సంఘ సభ్యులందరూ ప్రత్యక్షంగా పరిశీలించిన తదుపరి తగు నిర్ణయము చేయుటకు ఈ అంశమును వాయిదా వేయవలసినదిగా కోరియున్నారు.

తదుపరి గౌ. శాసన సభ్యులు కంకిపాడు నియోజక వర్గం శ్రీ దేవినేని రాజశేఖర్ గారు ది. 26.1.2008 నాటి తమ లేఖలో సదరు ఫన్‌టైమ్ క్లబ్ రోడ్డు వెడల్పునకు సంబంధించి శ్రీ మల్లినేని వెంకటేశ్వరరావు మరియు ఇతరులకు ప్రత్యామ్నాయముగా ఇవ్వచూపిన స్థలములు చాలా విలువైనవి అయి వుండి నగరమునకు నడిబొడ్డున వున్నవనియూ కావున సదరు స్థలమును ప్రజోపయోగమునకు ఉపయోగించి సదరు రోడ్డు వెడల్పు నందు భూములు కోల్పోవుచున్న వారికి నగర శివారు ప్రాంతములలో ప్రత్యామ్నాయ స్థలములు ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు స్థలములు నష్టపరిహారముగా కేటాయించుచూ స్టాండింగ్ కమిటీ వారిచే తీసుకొనబడిన నిర్ణయముపై అనేక ప్రముఖ దినపత్రికల యందు ప్రతికూలమైన వార్తా ప్రచురణలు జరిగియున్న విషయములు తెలియజేయుచూ మరియు విజయవాడ నగరపాలక సంస్థ చట్టము నందలి సెక్షను 148 (3) ననుసరించి ఏదైన ఆస్థిని ధఖలు చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదముతో ప్రభుత్వమునకు ప్రతిపాదన పంపవలసియున్నందున పై విషయములన్నియూ కౌన్సిల్ దృష్టికి తెస్తూ తగు నిర్ణయము కొరకు ఉంచడమైనది. (ఆర్.సి.జి2-14879/98).

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.376, తేది: 04-02-2008 నందు వాయిదా వేయడమైనది).

**8/8 -** విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ వ్యాపార మరియు యితర కార్యకలాపాల నిర్వహణకై సెక్షన్-**516, 521, 539** మరియు **623** ప్రకారము లైసెన్సు పొందవలసియున్నది. సదరు లైసెన్సుల మంజూరుకై సెక్షన్-**622 (2)** ప్రకారము లైసెన్సు ఫీజులను కమీషనరుచే నిర్ణయించబడి కౌన్సిల్ వారి అనుమతి పొందవలసియున్నది. ప్రస్తుతము అమలులో వున్న డి. అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ది.**1-4-2004** నుండి అమలగునట్లుగా తీర్మానము నెం.**384**, ది.**24-2-2004** ద్వారా ఆమోదము పొందియున్నది. సదరు రేట్లను నిర్ణయించి మూడు సంవత్సరముల కాలము అయినందున వాటిని మరలా రివైజ్ చేయవలసిన ఆవశ్యకత వున్నందున కౌన్సిల్ వారి ముందుంచగా తీర్మానము నెం.**3**, తేది: **27-4-07** నందు కమిటీని ఏర్పాటు చేయుచూ కమిటీ రిపోర్టును తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించినారు. కానీ సదరు కమిటీ వారి నుండి ఏ నిర్ణయము రానందున **2007**వ సం.మునకు పాత రేట్లనే కొనసాగించుట జరిగినది. అందువలన కార్పోరేషన్‌కు ఆర్థికముగా నష్టము వాటిల్లినందున ప్రస్తుత ఆర్థిక సంవత్సరమునకు మరల నష్టము జరుగకుండా షాపులు, లీజులకు ప్రతి **3** సం.ములకు **33 1/3 %** పెంపుదల చేయుచున్నట్లు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజును కూడా ముడు సంవత్సరములపాటు అమలులో ఉండునట్లుగా యిందుతో జతపరచిన రేట్ల ప్రకారము **33 1/3 %** పెంపుదల ప్రతిపాదించుచూ ఆమోదము కొరకై వుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. **(**ఆర్.సి.ఎఫ్.**1-57351/05).**

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.377, తేది: 04-02-2008 నందు వాయిదా వేయడమైనది).

9/9 - విజయవాడ నగరములోని 8వ డివిజను నందలి ఆర్.టి.సి.కాలనీ అరుణా రెసిడెన్సీ ఎదురుగా గల ఖాళీ స్థలము నందు నూతనముగా పార్కు ఏర్పాటు చేయుటకుగాను శ్రీ కోగంటి వెంకటేశ్వరరావు గారు రూ.1,00,000/-లు కంట్రిబ్యూషన్ ఏర్పాటు చేసియున్నందున వారు కోరిన విధముగా "శ్రీ కోగంటి రామయ్య మరియు తులశమ్మ వి.యం.సి.పార్కు"గా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు.

అందుపై సదరు పార్కు ఏర్పాటునకు రూ.1,00,000/-లను కంట్రిబ్యూషనుగా శ్రీ కోగంటి వెంకటేశ్వరరావు గారు ఏర్పాటు చేయుట వలన 8వ డివిజను నందలి అరుణా రెసిడెన్సీ ఎదురుగా గల ఆర్.టి.సి.కాలనీ నందలి పార్కునకు "శ్రీ కోగంటి రామయ్య మరియు తులశమ్మ వి.యం.సి.పార్కు"గా నామకరణము చేయుటకు అనుమతించవలసినదిగా కౌన్సిల్ వారికి వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.హెచ్1-41691/2007).

10/10- విజయవాడ నగరపాలక సంస్థ నందు శ్రీమతి బి.దమయంతి, అడిషనల్ అక్కౌంటెంట్‌గా పనిచేయుచూ ది.28-02-2007న స్వచ్ఛంద పదవీ విరమణ గావించినందున ఒక అడిషనల్ అక్కౌంటెంట్ పోస్టు ఖాళీగా కలదు. శ్రీ ఏ. మధుసూదనరావు, అసిస్టెంట్ కమీషనరుగా వ్యవహరించుచున్న మేనేజరు గారు ది.31-07-2008న పదవీ విరమణ చేయవలసివున్నది.

కావున పై ఖాళీలను దృష్టిలో వుంచుకొని సూపరింటెండెంట్ పోస్టు సదరు పైన తెల్పిన పోస్టులకు ఫీడరు పోస్టు అయినందున ప్రస్తుతం సూపరింటెండెంట్లుగా పనిచేయుచున్న వారి సీనియారిటీ ప్రాతిపదికగా మేనేజరు/అక్కౌంటెంట్/అడిషనల్ అక్కౌంటెంట్ల ప్యానల్‌ను ఈ క్రింద పేర్కొన్న విధముగా తయారుచేసి సదరు ప్యానల్‌ను కౌన్సిలు వారి ముందు సమర్పించడమైనది.

| క్రమ సంఖ్య | ఉద్యోగి పేరు సర్వశ్రీ/శ్రీమతి | హోదా | సంబంధిత హోదాలో చేరిన తేది | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | టి.రాంగోపాల్ | సూపరింటెండెంట్ | 29-10-94 | అభియోగములు కలవు. సస్పెన్షన్ నందు కలరు. |
| 2 | బి.లలితాంబ | సూపరింటెండెంట్ | 29-10-94 | |
| 3 | యం.వి.పూర్ణచంద్రరావు | సూపరింటెండెంట్ | 23-11-95 | అభియోగములు కలవు. |
| 4 | డి.నరసింహారావు | సూపరింటెండెంట్ | 20-12-96 | |

పై ప్యానల్‌ను ప్రభుత్వము వారి ఆమోదము కొరకు పంపుటకుగాను, కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి1-2349/1993)

11/11- శ్రీ నూకల నాగేశ్వరరావు, 39వ డివిజను కార్పోరేటరు గారు ది.14-02-2008 గల లేఖలో కె.బి.యన్.కాంప్లెక్సు ప్రక్కన గల డ్వాక్రా బజారును వారి డివిజనులో ఉన్న డ్వాక్రా గ్రూపు వారికి షాపులుగా ఎలాట్‌మెంటు చేయవలసిందిగా కోరుతూ దానితో ఒక అర్జీని జతపర్చి పంపినారు.

కె.బి.యన్.కాంప్లెక్సు నందలి, రోడ్డు వైపునగల ఖాళీ స్థలము 6X6=36 అడుగులు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1067, ది.11-04-2002 ననుసరించి శ్రీ కె.వి.రమణగారికి క్యాంటీన్ నడుపుకొనుటకు నెలకు రూ.400/-లు అద్దెపై కేటాయించుట జరిగినది. తదుపరి కార్పోరేషన్ వారు మొత్తము స్థలమును నెలసరి అద్దె రూ.24,285/-లు చొప్పున తీసుకొనవలసినదిగా కోరగా, సదరు శ్రీ కె.వి.రమణగారు ఆమోదము తెలుపనందున సదరు లీజును రద్దుచేయడమైనది. అందుపై సదరు శ్రీ కె.వి.రమణగారు హైకోర్టు నందు దావా నెం.19715/02 దాఖలు చేసినారు. సదరు దావాపై స్టే విచారణ కొనసాగుచున్నది.

శ్రీ నూకల నాగేశ్వరరావు, 39వ డివిజను కార్పోరేటరుగారు వారి ప్రతిపాదన ది.28-07-2007లో కె.బి.యన్.షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల రేకుల షెడ్డును 2005లోడ్వాక్వా గ్రూపు మహిళా బజారు నిమిత్తం ఏర్పాటు చేసినారని, కాని యిప్పటివరకు ఎవ్వరికినీ ఎలాట్ చేసియుండలేదని, కనుక సదరు డివిజనులో గల పేద డ్వాక్వా గ్రూపు వారికి షాపులు క్రింద ఎలాట్‌మెంటు చేయవలసినదిగా కోరుచున్న ప్రతిపాదనపై కౌన్సిల్ వారు వారి తీర్మానము నెం.204, తేది.06-08-2007లో ఆఫీసు రిమార్కులతో తదుపరి సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించియున్నారు.

తదుపరి పై రెండవ పేరాలో పేర్కొనిన 36 అడుగులు స్థలమును మినహాయించి, మిగిలిన 1272.6 చదరపు అడుగుల స్థలము అందు గల షెడ్డును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.184, ది.14-09-2006 ననుసరించి, నెలకు రూ.8908/-లు అద్దె మరియు గుడ్‌విల్ రూ.50,000/-లుగా నిర్ణయించి, సంవత్సరము అద్దెను అడ్వాన్సుగా చెల్లించు షరతుపై శ్రీ వి.రవి కుమార్ గారికి కేటాయించుటకు తీర్మానించియున్నారు. సదరు శ్రీ వి.రవికుమార్ గారు గుడ్‌విల్ రూ.50,000/-లు మరియు ఒక సంవత్సరము అద్దె రూ.1,06,896/-లను డి.డి.లు 102691 మరియు 102692 ద్వారా చెల్లించినారు. సదరు మొత్తములు ది.17-03-2007న నగరపాలక సంస్థ నిధులకు జమ అయినవి. తదుపరి సదరు షెడ్డును ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్ నడుపుటకుగాను శ్రీ వి.రవి కుమార్ గారికి మూడు సంవత్సరములకు ది.17/03/2007 నుండి ది.16/03/2010 వరకు కేటాయించుచూ ది.17-03-2007న ఉత్తర్వులు యిచ్చుట జరిగినది. శ్రీ వి.రవికుమార్, లీజుదారుడు డిసెంబరు, 2007 వరకు నెలసరి అద్దెలు పూర్తిగా చెల్లించియున్నారు. కానీ సదరు లీజుదారుడు ఫాస్టు ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించియుండనందున, సదరు స్థలములో బిక్షగాళ్లు మరియు చెత్త కాగితములు ప్రోగు చేసుకొనువారు ఆక్రమించి ఉండుటవలన లీజుదారునకు వెంటనే సదరు స్థలమునకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసినదిగా నోటీసును యివ్వగా వారు సదరు స్థలములో ఫాస్టు ఫుడ్ సెంటర్ ప్రారంభించుటకు కొన్ని మార్పులు చేసుకొనుటకు దరఖాస్తు చేయగా సదరు దరఖాస్తుపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-1 గారి రిమార్కుల ననుసరించి, రూ.25,000/-లు నగరపాలక సంస్థకు చెల్లించి తదుపరి మార్పులు, చేర్పులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు-1 గారి పర్యవేక్షణలో చేసుకొనవలసినదిగా ఆదేశించడమైనది. లీజు దారుడైన శ్రీ వి.రవి కుమార్, చలానా నెం.07740, తేది.15-02-2008న రిస్టోరేషన్ చార్జీల క్రింద రూ.25,000/-లు చెల్లించినారు. సదరు చేర్పులు, మార్పుల పనిని కూడా ప్రారంభించినారు.

ఇట్టి పరిస్థితిలో శ్రీ నూకల నాగేశ్వరరావు, 39వ డివిజను కార్పోరేటరు గారు సదరు స్థలమును అందులో గల షెడ్డులు డ్వాక్వా గ్రూపు వారికి కేటాయించవలసినదిగా కోరినందునను, కాని పై ఆఫీసు రిమార్కుల దృష్ట్యా ప్రస్తుత లీజుదారుడు శ్రీ వి.రవి కుమార్ గారు స్థాయీ సంఘము వారి షరతులకు లోబడి సొమ్ము చెల్లించి పనిని ప్రారంభించినందున కార్పోరేటర్ గారి ప్రతిపాదనను పరిశీలన నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎ2-31719/2005)

12/12- శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి తమ ప్రతిపాదనలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని జర్నలిస్టులకు, పత్రికా ఫోటోగ్రాఫర్లకు కార్పోరేషనుకు సంబంధించిన ఖాళీ స్థలములలో ఇళ్ళు నిర్మించుకొనుటకు స్థలాలు కేటాయించవలసినదిగా ప్రతిపాదించగా కార్పోరేషన్ వారు తమ తీర్మానము నెం.101, తేది.07-07-2006లో ఆఫీసు వారి రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియజేయునది జర్నలిస్టులకు, ఫోటో గ్రాఫర్లకు ఇండ్ల స్థలాలు కేటాయించుటకు నగరపాలక సంస్థ వద్ద ఖాళీ స్థలాలు లేవని కార్పోరేషన్ వారి ముందుంచగా కార్పోరేషన్ వారు తమ తీర్మానము నెం.116, తేది.20-06-2007లో పునఃపరిశీలించవలసినదిగా కోరుచూ తీర్మానించియున్నారు.

ఇందుపై తెలియజేయునది సుప్రీంకోర్టు, హై కోర్టు ఆదేశములపై ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.72, తేది.20-2-2002 ప్రకారము లే-అవుట్ ఖాళీ స్థలాలు ఇండ్ల స్థలాలుగా కేటాయించుటకు వీలుపడదు. మరియు నగరపాలక సంస్థ వద్ద జర్నలిస్టులకు, ఫోటోగ్రాఫర్లకు ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖాళీ స్థలాలు లేవని తెలుపుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది (ఆర్.సి.జి1-32300/2007)

13/13- జి.ఓ.యం.యస్.నెం.572, తేది.08-11-2006 మరియు నెం.810, తేది.13-11-2007 నందు డా.పి.వి.రమణమూర్తి, మెస్సర్స్ ఆంధ్రా హాస్పిటల్స్ వారికి సి.వి.ఆర్. స్కూలు ప్రాంగణములో ఆంధ్రా హాస్పిటల్స్ ప్రక్కన క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణమునకు 700 చ.గ.ల స్థలమును వారి స్వంత ఖర్చులతో నిర్మించుకొనుటకు 12 సంవత్సరములకు, సంవత్సరమునకు 10 లక్షలు చొప్పున 3 సంవత్సరములకు ఒకసారి లీజు మొత్తమును 33 1/3% పెంపుదలపై లీజుకిచ్చుటకు ఉత్తర్వులు జారీ చేయబడినందున కౌన్సిలు వారి తీర్మానము నెం.522, తేది.06-01-2007, నెం.293, తేది.28-12-2007 నందు రికార్డు చేయడమైనది.

తదుపరి డా.పి.వి.రమణమూర్తి, చీఫ్ ఎగ్జిక్యూటివ్, మెస్సర్స్ ఆంధ్రా హాస్పిటల్స్ వారి లేఖ ది.23-11-2007 నందు ఎలాట్ చేసిన ఖాళీ స్థలము యొక్క లీజు మొత్తము చాలా ఎక్కువగా ఉన్నందున, లీజు కాలము ముగిసిన పిదప నగరపాలక సంస్థకు అప్పగించవలసియున్నందున మరియు సదరు క్యాన్సర్ హాస్పిటల్ పేదలకు ఉచిత సేవలు అందించబడుననియూ, అందుపై ఈ క్రింది తెలిపిన విషయములలో సడలింపు యివ్వవలసినదిగా గవర్నమెంటు వారిని కోరినారు.

1. 3 సంవత్సరములకు ఒకసారి 33 1/3% నుండి 10% కు తగ్గించుట.
2. లీజు కాలము 12 సంవత్సరముల నుండి 25 సంవత్సరములకు పొడిగించుట.

సదరు లేఖపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు ఆంధ్రప్రదేశ్ వారి మెమో నెం.25456/K2/2007-1, dt.06-02-2008 నందు సదరు లీజు పొడిగింపు మరియు 3 సంవత్సరములకు ఒకసారి అద్దె పెంపుదల విషయములలో నూతనముగా కౌన్సిలు వారి తీర్మానముతో ఒక రిపోర్టు పంపవలసినదిగా కోరినారు.

కావున పైన తెలిపిన విషయములపై తగు నిర్ణయము కొరకు కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.A7-6460/2001)

14/14- 1965వ సంవత్సరములో విజయవాడ పురపాలక సంఘము వారిచే యన్.టి.ఎస్.నెం.476, రెవిన్యూ వార్డు నెం.5, బ్లాకు నెం.7 నందు భావన్నారాయణ వీధిలో పురపాలక సంఘము వారికి చెందిన 745 చదరపు గజముల స్థలమును శ్రీ తేలప్రోలు బాపనయ్య విద్యా ధర్మనిధి ట్రస్టు వారికి సంవత్సరమునకు రూ.400లపై లీజుకు యివ్వటమైనది. సదరు లీజు స్థలమును లీజుదారుడే వారి స్వంత ఖర్చులతో బిల్డింగు నిర్మాణము చేసుకొని స్కూలు నడుపుటకు 25 సంవత్సరములకు అనగా 1966వ సంవత్సరము నుండి 1991వ సంవత్సరము వరకు అనుమతించటమైనది.

ఆవిధముగానే సదరు ట్రస్టు వారు గ్రౌండు మరియు మూడు అంతస్తుల భవనమును నిర్మాణము చేసుకొని ఎల్.కె.జి.నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం స్కూలును స్థాపించినారు. ఈ స్కూలుకు ప్రభుత్వము వారి గుర్తింపు మరియు గ్రాంటు కూడా కలదు.

సదరు లీజు కాలము 1991వ సంవత్సరముతో ముగిసినందున కౌన్సిల్ తీర్మానము నెం.52, ది.22-04-1991లో ప్రస్తుతము చెల్లించుచున్న లీజు మొత్తము రూ.400/-లు నుండి రూ.4000/-లకు పెంపుదల చేయుచూ లీజు కాలమును మరియొక 25 సంవత్సరములకు అనుమతించినారు.

సదరు లీజు స్థలమును నామినల్ లీజుపై యిచ్చుట వలన మరియు విజయవాడ నగరపాలక సంస్థకు దీన్పై రావలసిన ఆదాయము చాలా తక్కువగా ఉన్నందున, కౌన్సిలు వారు వారి తీర్మానము నెం.46, ది.19-06-1996లో సదరు స్థలమును సదరు లీజుదారునకు అమ్మివేయుటకు తీర్మానించి, ఆ విధముగా లీజుదారునికి వారి సమ్మతిని తెలియచేయవలసినదిగా కోరుట జరిగినది.

కౌన్సిల్ తీర్మానము నెం.52, ది.21-04-1991, లీజు కాలమును 25 సంవత్సరములకు పొడిగించుటకు తీర్మానించినారు. కానీ లీజు స్థలము అమ్మివేయవలయునన్న ఉద్దేశ్యము ఉండుటచే లీజు కాలమును పొడిగించుచూ లీజుదారునికి ఉత్తర్వులు యిచ్చియుండలేదు.

దరిమిలా సదరు లీజు స్థలమును ట్రస్టువారికి విక్రయించుటకుగాను జరిపిన సంప్రదింపులు, ఉత్తర ప్రత్యుత్తరాల పర్యవసానంగా, సదరు స్థలము విలువ చదరపు గజమునకు, రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి విలువ రూ.7,800/- ఉండగా అతి తక్కువగా, రూ.2,250/-లు మాత్రమే చెల్లించుటకు సమ్మతి తెలిపినందున సదరు స్థలమును ఖాళీచేయుటకు లేదా, ప్రస్తుత విలువల ప్రకారము లీజు మొత్తమును చెల్లించుటకుగాను నోటీసు జారీచేసిన మీదట సదరు ట్రస్టు వారు, స్థానిక 2వ అదనపు సివిల్ జడ్జి కోర్టు నందు సూట్ దాఖలు చేసి మధ్యంతర ఉత్తర్వులు పొందియున్నారు. సదరు కేసు యింకనూ పెండింగ్‌లో కలదు. తదుపరి సదరు రేటు నిర్ణయించుటకుగాను, గతములో కౌన్సిల్ రిజల్యూషన్ నెం227, తేది.26-09-2003 ద్వారా డిప్యూటీ మేయరు, సంబంధిత కార్పొరేటరు, మరియు ఇతరు పార్టీల ఫ్లోర్ లీడర్లతో ఒక అడ్‌హక్ కమిటీ నియమించుట జరిగినది. కానీ సదరు కమిటీవారు ఏ విధమైన నివేధికను యిచ్చియుండలేదు.

పై వివరణ దృష్ట్యా, కార్పోరేషన్ వారు సదరు లీజు స్థలమును లీజుదారుడైన శ్రీ తేలప్రోలు బాపనయ్య విద్యాధర్మనిధి ట్రస్టు వారికి అమ్మివేయుటకు సంసిద్దతగా ఉన్నప్పటికిని, ట్రస్టు వారు పదే పదే ఈ విషయములో స్థలము రేటు విషయమై రిప్రజెంటేషన్సు పెట్టుచున్నందున, మరియు ది.02-12-2006న సదరు లీజుదారుడు చదరపు గజము రూ.10,000/-లకు కొనుగోలు చేయుటకు వారి సమ్మతిని తెలియచేయుచూ, అర్జీ పెట్టినందున, మరియు ప్రభుత్వము వారు వారి మెమో నెం.13333/K2/2005, తేది.14-12-2005, 23-11-2006, 18-12-2006లలో సదరు విషయమై రిమార్కులు కోరినమీదట, ఈ విషయములో జరిగిన ఉత్తర ప్రత్యుత్తర వగైరా వివరాలలో రిమార్కులు పంపబడినవి.

అందుమీదట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి జి.ఓ.యం.యస్.నెం.169, యం.ఎ., అండ్ యు.డి. డిపార్టుమెంటు, తేది.23-02-2008 ద్వారా సదరు ట్రస్టు వారికి ఈ క్రింది షరతులకు లోబడి అమ్ముటకుగాను అనుమతి మంజూరు చేయబడినది.

1. సదరు స్కూలును చారిటబుల్ పద్దతిలో మాత్రమే నడుపవలయును.
2. సదరు స్థలమును ఏవిధమైన కమర్షియల్ వినియోగముగా మార్పుదల చేయకూడదు.

సదరు జి.వోను రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.A4-34136/1998)

**15/15-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.**126**, తేది: **06-02-08**లో యం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్ వారు రాష్ట్రములోని మునిసిపల్ కార్పొరేషన్‌ల యొక్క గౌరవ మేయర్లు, డిప్యూటీ మేయర్లకు గౌరవ వేతనము, కాంపెన్‌సేటరీ, కన్వేయన్స్ మరియు స్పెషల్ ఎలవెన్స్‌లు మరియు కార్పొరేటర్లకు కన్వేయన్స్ ఎలవెన్స్‌లు ది.**6-02-2008** నుండి ఈ క్రింది విధముగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

| వ. నెం. | హోదా | ప్రస్తుతము చెల్లించుచున్న మొత్తము | పెంచిన మొత్తము |
|---|---|---|---|
| 1) | గౌ॥ మేయర్లకు | రూ.7,000/- | రూ.14,000/- |
| 2) | గౌ॥ డిప్యూటీ మేయర్లకు | రూ.4,000/- | రూ.8,000/- |
| 3) | కార్పొరేటర్లకు | రూ.2,000/- | రూ.4,000/- |

పై విధముగా పెంచిన మేయరు, డిప్యూటీ మేయర్లకు గౌరవ వేతనము, కాంపెన్‌సేటరీ ఎలవెన్స్‌లు మరియు స్పెషల్ ఎలవెన్సులను మరియు కార్పొరేటర్లకు కన్వేయన్స్ ఎలవెన్స్‌లు ది.**6-02-2008** నుండి చెల్లించుటకుగాను సదరు జి.ఓ.ను రికార్డు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.యం.**1-19183/2004**).

16/16- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్థి యజమానులు నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్థి పన్నులు ప్రస్తుత సంవత్సరమునకు సంబంధించినవిగాని లేదా పాత బకాయిలు గాని ది.31-03-2008లోపు మొత్తము ఒకే సారిగా గాని లేదా వాయిదాల రూపేణాగాని చెల్లించిన వారికి వడ్డీ మాఫీ చేయబడునని ప్రభుత్వము వారిచే జారీచేయబడిన ది.15-03-2008న నెం.238 గల ఉత్తర్వులు కౌన్సిలు వారి సమాచారము మరియు రికార్డు కొరకు వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.A1-35561/2007)

17/17- ప్రభుత్వము వారు తమ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.89, ది.29-01-2008 ద్వారా పునరావాస కాలనీలలోని అనగా పాయకాపురం, కుందావారి కండ్రిక, ఊర్మిళా సుబ్బారావు నగర్, శాంతినగర్, రాజీవ్ నగర్, ఎన్.ఎస్.సి.బోస్ నగర్ మొదలైన ప్రాంతాలలో నగరపాలక సంస్థ వారిచే కేటాయించబడిన ఇండ్ల స్థలాలను గతములో వలెనే తక్కువ రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీపై రిజిష్టర్ చేయుటకు ది.30-04-2008 వరకూ గడువు పొడిగించుచూ ఉత్తర్వులు జారీచేసియున్నారు.

జి.ఓ.యం.యస్.నెం.89, ది.29-01-2008 నకలును దీనితో జతపరచుచూ సమాచారము మరియు రికార్డు చేయుటకు కార్పొరేషన్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-818/1998)

<u>శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

**18/18-** నగర పరిధిలో రిజిష్టర్డు డాక్యుమెంట్ కలిగియుండి ఇళ్లు కొనుగోలు, అమ్మకాలు జరిపినపుడు, పేరు మార్చుకొనుటకు వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. దీని వలన మధ్య తరగతి, సామాన్యులపై అధిక భారం పడింది. అందువలన పాత పద్ధతిలో మొదటి లక్ష రూపాయలకు రూ.**250/-**లు చొప్పున, ఎంత విలువ వున్నప్పటికి రూ.**310/-**లు మించి వసూలు చేయరాదని ప్రతిపాదించడమైనది. (కార్పొరేషన్ వారి తీర్మానము నెం.343, తేది: 01-02-2008 నందు వాయిదా వేయడమైనది).

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

19/19- 14వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లోని ఆర్.ఎస్. నెం.43 నందు ఉన్న 4.52 సెంట్లు కృష్ణా రివర్ పోరంబోకు స్థలంలో 1.66 సెంట్ల స్థలం హిందూ శ్మశాన వాటికదనియు, 0.50 సెంట్లు లారీల పార్కింగ్ కొరకు మరియు 2.02 సెంట్లు స్థలం క్రిష్టియన్ బరియల్ గ్రౌండ్ కొరకు ఇచ్చినారని ది.28-12-2007న జరిగిన కౌన్సిల్ సమావేశములోని 16వ ప్రశ్నకు సమాధానముగా చెప్పినందున, పైన చెప్పిన 4.52 సెంట్ల స్థలంలో ఇప్పుడున్న హిందూ శ్మశాన వాటికకు (20 సెంట్లు) పడమరగా 50 సెంట్లు మాత్రమే మెరక ప్రాంతంగా ఉండి, మిగతాది ఆఫీసు వారు సూచించిన ప్రాంతం అంతా గత 10 సంవత్సరములుగా విజయవాడ నగరములోని చెత్తను తరలించి మెరకచేసినటువంటి ప్రాంతం 1996కు పూర్వం ఆ ప్రాంతం అంతా కృష్ణా బ్యారేజ్ నుంచి వదలబడిన నీరు దిగువ ప్రాంతాలకు పారుతూ ఉండేది. కృష్ణా నదికి వరదలు వచ్చినప్పుడు ఇప్పుడు వేస్తున్న చెత్త వరద ప్రవాహ వేగానికి కొట్టుకొనిపోయి ఆ ప్రాంతం అంతా నీటి గుంటలు ఏర్పడుచున్నవి. మరల వర్షా కాలం పోయిన తరువాత ఆ ప్రాంతం అంతా చెత్తతో పూడ్చుట జరుగుచున్నది. పై విషయాలన్నీ ఆఫీసు వారు పరిశీలించకుండా మరియు పైన ప్రాంతాలలో కరకట్ట నిర్మాణం కూడ అమలులో ఉన్నందున కరకట్ట నిర్మాణానికి మార్కింగ్ చేసిన తరువాత మిగిలివున్న స్థలాన్ని మాత్రమే హిందూ, క్రిష్టియన్, లారీల పార్కింగ్‌ల కొరకు మరియు ఇతర అవసరాలకు వినియోగించవలసినదిగాను ప్రతిపాదించడమైనది.

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.364, తేది: 04-02-2008 నందు వాయిదా వేయడమైనది).

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

20/20- విజయవాడ నగరపాలక సంస్థలో 5 వార్డు కమిటీలున్నాయి. ఈ ఐదు వార్డు కమిటీలకు ఛైర్‌పర్సన్స్ ఉన్నారు. వార్డు కమిటీ రూములు ఛైర్‌పర్సన్స్‌కు మరియు ఆయా వార్డు కమిటీల సభ్యులకు అందుబాటులో లేవు, తక్షణమే వార్డు కమిటీ రూములలో సౌకర్యాలు కల్పించడం ద్వారా, వార్డు కమిటీల పని విధానాన్ని మెరుగు పరచుకునేందుకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

21/21- రానున్న వేసవిని దృష్టిలో వుంచుకొని మంచినీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

ఎ) డీఫంక్ట్ అయిన బార్లు స్థానే క్రొత్త బోర్లు వేయుట.

బి) దశాబ్దాల క్రితం వేసిన పైపు లైన్‌లను మార్చి క్రొత్త లైన్స్ వేయుట.

సి) నోటిఫైడ్ స్లమ్స్ మరియు అన్-నోటిఫైడ్ స్లమ్స్ ప్రాంతాల్లో మంచినీటి సమస్య నివారణకై చర్యలు చేపట్టుట.

డి) మంచినీటి ట్యాంకర్లు ద్వారా మంచి నీటిని సరఫరా చేయుట.

పైన పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

22/22- వివిధ గ్రూప్‌ల పేరిట రుణం రూపంలో తీసుకొన్న చెత్త తీసుకెళ్ళే వాహనాలు (టిప్పర్, ఆటో వగైరా) నగరపాలక సంస్థ ఆధీనంలోనే నడుస్తున్నాయి, వినియోగించబడుతున్నాయి. రుణం తీరిపోయిన తదుపరి కార్పొరేషన్ చెల్లించాల్సిన అద్దె ఆయా గ్రూప్‌లకు చెందేలా, ఆయా గ్రూప్‌ల అకౌంట్స్‌కు 'జమ' అయ్యేలా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

23/23- వివిధ ప్రాంతాల్లో వేసిన ఎస్.వి.ల్యాంప్‌లు, ఎం.పి.ల్యాంప్‌లు మాడిపోయిన (బల్బులు కాలిపోయిన) వాటిస్థానే కొత్త బల్బులు వేయాల్సిందిగానూ, కొత్త ప్రాంతాల్లో వేసిన పోల్స్‌కు ఎస్.వి.ల్యాంప్స్ లేదా ఎం.వి.ల్యాంప్‌లు కొత్తగా వేసేందుకుగాను తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

24/24- నగరంలో అవసరమైన ప్రాంతాల్లో దోబీ ఖానాలు నిర్మించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగానూ, ప్రస్తుతం వున్న దోబీ ఘాట్‌లకవసరమైన సదుపాయాలు కల్పించేందుకు, రిపేర్లు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

25/25- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట నందు యువకులు, విద్యార్థులు మరియు డివిజన్ ప్రజలు ఆరోగ్యముగా ఉండుట కొరకు జిమ్ము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

26/26- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటలో రైల్వే గేటుకి ఎదురుగా బిటి.రోడ్డు ప్రక్కన కార్పోరేషన్ స్థలంలో ఆంధ్రుల ఆశాజ్యోతి, పేద ప్రజల పెన్నిధి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహం ఏర్పాటుకు ఎన్.టి.ఆర్. అభిమానులు ఆ ఖర్చు భరించెదరు. కావున ఎన్.టి.రామారావు గారి విగ్రహ ఏర్పాటుకి అనుమంతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతం రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

27/27- నగరములో ట్రాఫిక్ అధికంగా పెరగడం, వాహనాలు సంఖ్య కూడా పెరగడం వలన రోడ్లు అన్ని విపరీతంగా రద్దీ ఏర్పడటం జరుగుచున్నది. వాహనాలు చాలా వరకు ఈ నగరంలో రోడ్లపైనే పార్కు చేయుచున్నారు.

ప్లాన్ అప్రూవల్ పొందిన ఇళ్ళల్లో గ్రౌండ్ ఫ్లోర్ పూర్తిగా పార్కింగ్‌కు వదలినచో, సదరు ఇళ్ళకు పైన ఫ్లోర్ వేసుకొనుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది. తద్వారా రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయకుండా వెసులుబాటు కల్పించబడును.

శ్రీ బుద్దా జగన్నాథం, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

28/28- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ హాలు నందు మన భారతదేశ ప్రధానమంత్రి అయినటువంటి దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ మరియు శ్రీ రాజీవ్ గాంధీ చిత్ర పటములు కౌన్సిల్ హాలు నందు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

29/29- జాతీయ పతాక రూప శిల్పి కీ.శే. పింగళి వెంకయ్య గారి కాంస్య విగ్రహం (బ్రెస్ట్ సైజు)ను నగరపాలక సంస్థ కార్యాలయంలో, కౌన్సిల్ ఎదురుగా గల లాన్ మధ్య భాగములో ఏర్పాటు చేయవలసినదిగా నగరపాలక సంస్థను కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

30/30- 52వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట నందు మన కార్పొరేషన్ స్థలంలో కేర్ అండ్ షేర్ వారు స్కూల్ భవణం నిర్మాణం చేయడం జరిగినది. రాబోవు విద్యా సంవత్సరము నుండి పదొవ తరగతి కూడా ఆ స్కూల్‌లో పిల్లలు చదువుకోవటం జరుగును. కావున స్కూల్ పై అంతస్తు రేకుల షెడ్ కార్పొరేషన్ వారి ద్వారా వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కాజా సరోజ,19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

31/31- 19వ డివిజన్ కర్నాటి రామమోహనరావు నగరపాలక సంస్థ హై స్కూలు నందు తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం క్లాసులు నిర్వహించుచున్నారు. తరగతి గదులు అవసరానికి తగిన విధంగా లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. విద్యా భోదనకు ఆటంకంలు ఏర్పడుచున్నవి. కావున విద్యా భోదనకు అవసరమైన తరగతి గదుల నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

32/32- 19వ డివిజన్ శాతవాహన కాలేజీ వెనుక వైపు నుండి ఏలూరు రోడ్డు వరకు ఉన్న వీధిలో భూగర్భ డ్రైనేజీ పాత పైపు లైన్లు మార్చి కొత్త పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది.పైపు లైన్లు ఏర్పాటు వలన తారు రోడ్డు పాడైనది. స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

33/33- 19వ డివిజన్ నందు దాసరి వారి వీధి, రామనాధం వీధులలో భూగర్భ డ్రైనేజి పైపు లైన్లు పాతవి అవ్వడం వలన, ప్రస్తుతం డ్రైనేజీ కనెక్షన్ల సంఖ్య పెరిగి పైపు లైన్లు తరుచూ పొంగి ప్రవహిస్తూ, పగిలిపోవుచున్నవి. కావున వెంటనే దాసరి వారి వీధి, రామనాధం వారి వీధులలో భూగర్భ డ్రైనేజీ పైపు లైన్లు 12 అంగుళాల సైజువి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/34- విజయవాడ నగరపాలక సస్థ శానిటేషన్ విభాగంలో అవసరమైన తోపుడు బండ్లు, చీపుర్లు, గంపలు, పారలు, రిక్షాలు లేకపోవడం వలన పారిశుద్య కార్యక్రమాలు సక్రమంగా జరగడంలేదు. హెల్త్ విభాగంలో శానిటేషన్ విషయంపై మాట్లాడితే, అవసరమైన పరికరాలులేక ఇబ్బంది పడుచున్నట్లు సమాధానం వస్తుంది. కావున వెంటనే శానిటేషన్ సక్రమ నిర్వహణకు అవసరమైన తోపుడుబండ్లు, చీపుర్లు, గంపలు, పారలు, రిక్షాలు వెంటనే సప్లయి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

35/35- 19వ డివిజన్ సీతారాంపురం శ్రీనివాసరావు వీధి, బారిష్టర్ వీధి, రామానాయుడు వీధి, బాలాజీ వీధులలో భూగర్భ డ్రైనేజీ పైపు లైన్లు ఏర్పాటు చేయడం పూర్తి అయినది. కావున రోడ్లు పాడైనందున స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే పైతెల్పిన వీధులలో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

36/36- విజయవాడ నగర పరిధిలో ఉన్న మెయిన్ రోడ్లు మరియు ఇతర రోడ్లలో రోడ్ల మధ్యలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ యొక్క మూతలను రోడ్డు లెవల్‌కు సమానముగా ఏర్పాటుచేసి ప్రమాదములు నివారించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పత్తి నాగేశ్వరరావు, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

37/37- 28వ డివిజన్, హెచ్.బి.కాలనిలో ఉన్న ట్రైయాంగిల్ పార్క్‌లో ఉత్తరం వైపు ఉన్న ఖాళీ స్థలంలో గౌ.మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి శిలా విగ్రహమును వారి అభిమానులు సొంత ఖర్చుతో ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి కాశీనాధ్, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

38/38- కృష్ణలంక ప్రాంతంలో ఆర్.సి.హెచ్. సెంటర్‌ను నెల కొల్పేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీదాసరి దాస్ ప్రకాష్,16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

39/39- విజయవాడ నగరంలోని చలసాని నగర్‌లో గల శాంపిల్ బిల్డింగ్‌ను కేంద్రంగా చేసుకుని గత 5 సంవత్సరాల క్రితం ఎన్.ఆర్.ఐ., వారు సేవా ధృక్పధంతో ఆస్పత్రిని నెలకొల్పియున్నారు. నాటి నుండి ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు అందించటంతోపాటు ఉచితంగా మందులు కూడా సరఫరా చేయటంతో ఈ ఆస్పత్రిని చలసానినగర్‌కే పరిమితం కాకుండా పరిసర ప్రాంతాలైన రామలింగేశ్వరనగర్, బాలాజీనగర్, రాధానగర్, తారకరామానగర్, భూషేష్‌గుప్తా నగర్, నెహ్రూ నగర్, రణదివేనగర్ తదితర మురికివాడలకు చెందిన వేలాది మంది నిరుపేద ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకుంటున్నారు.

ఈ తరుణంలో చలసానినగర్ (రాణిగారితోట) లోని ఎన్.ఆర్.ఐ. ఆస్పత్రిని హఠాత్తుగా తరలించాలని యోచించటం స్థానిక ప్రజలను తీవ్రంగా కలవర పెడుతోంది. కావున వేలాది మంది నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలనందిస్తున్న చలసాని నగర్‌లోని ఎన్ఆర్.ఐ., ఆస్పత్రిని తరలించకుండా ఇక్కడే కొనసాగించేందుకు కార్పోరేషన్ వారు తగు సానుకూల చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీగోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

40/40- మన కార్పోరేషన్‌లో మలేరియా సిబ్బంది తక్కువగా (260 మంది) వున్నారు. వీరిని ప్రతి డివిజన్‌కు 10 మంది చొప్పున 59 డివిజన్లుకు నియమించవలసినదిగా మరియు రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ.నెం.2501, తేది.13-07-2006 ప్రకారము వేతనాలు అమలుచేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీకాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

41/41-విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేయుచున్న ఎన్ఎం.ఆర్.కార్మికుల వేతనాలు 2007-2008 సంవత్సరం స్టాండర్డు షెడ్యూల్డు ఆఫ్ రేట్లు (SSR) ప్రకారం టెక్నికల్ మరియు నాన్-టెక్నికల్ వర్కర్లందరకూ కూడా ది.01-06-2007 నుండి అమలు జరుపుటలో జరుగుచున్న జాప్యం నివారించి వెంటనే వేతనాలు సవరించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి వీరమాచినేని లలిత, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన-

42/42- 43వ డివిజన్‌లో అనగా దుర్గాపురం, సాంబమూర్తి రోడ్డులో గల బిల్డర్స్ అసోసియేషన్ (యోగా కేంద్రము) ప్రక్కన గల ఖాళీ స్థలములో స్త్రీలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

43/43- విజయవాడ నగరపాలక సంస్థ హెల్త్ విభాగంలో పారిశుద్ధ్య కార్మికులకు ఐరిస్ విధానం ద్వారా మస్తరు వేయు పద్ధతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏ నగరపాలక సంస్థ, మున్సిపాలిటీలందు అమలులో లేనందున, ఈ విధానం వలన మహిళా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నందున ప్రతి రోజు ఐరిస్ మస్తరు విధానంను రద్దుపరచుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

44/44- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేస్తున్న డ్వాక్రా, సిఎం.ఇవై., కాంట్రాక్టు కార్మికుల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి. నెం2501, తేది.13-07-2006 ప్రకారం సవరించి అమలు జరుపుటకు తగు చర్యలను చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

45/45- బిల్డింగ్ పీనలైజేషన్ స్కీము జీ.ఓ.లు నెం.112, 113 లు ప్రజానుకూలంగా తగు మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

46/46- కేంద్ర ప్రభుత్వం రైతులకు, రాష్ట్ర ప్రభుత్వం SC, ST, BC తదితర వర్గాల వారికి రుణ బకాయిలను రద్దు చేసిన విధంగానే పట్టణాలలో పేదల కొరకు ప్రభుత్వం నిర్మించిన పక్కా గృహాల రుణ బకాయిలను, బ్యాంకు అప్పులను రద్దుపర్చవలసినదిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ ప్రతిపాదించడమైనది.

47/47- నగరములో దెబ్బతిన్న బి.టి., సి.సి., రోడ్లను, భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సరఫరా పైపు లైన్ల కొరకు త్రవ్విన రోడ్లను అభివృద్ధి పరచుటకు తగిన రిపేర్లు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని, 2008 ఏప్రియల్, మే నెలలలో ఈ పనులు పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

48/48- నగరములో వివిధ ప్రాంతాల నుండి తొలగించి తాత్కాలికంగా పునరావాసం కల్పించబడిన నిరుపేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, ఇల్లు పై కప్పులకు తాటాకు లేదా ప్లాస్టిక్ పట్టాలు కేటాయించాలని, ఇళ్ళ స్థలాలు మెరక చేయుటకు రబ్బీష్ మెటల్ సప్లయి చేయుటకు, ప్రతి ఇంటికి ఒక దోమతెర తదితరములు ఉచితంగా సప్లయి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

49/49- నగరములో చిరు వ్యాపారుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న ఆశీళ్ళను నిరోధించాలని, అక్రమముగా వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

50/50- పట్టణ పేదలకు ప్రభుత్వం నిర్మించిన పక్కా గృహాలకు హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్ చట్టం సెక్షను 202 ఎ ప్రకారం 6 నెలలకు రూ.2/-లు మాత్రమే ఆస్థి పన్ను వసూలు చేయుటకు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

51/51- రాష్ట్ర ప్రభుత్వం పేదల కొరకు నిర్మించిన పక్కా గృహాలకు ఉచితంగా ఎటువంటి డోనేషన్, రోడ్డు కటింగ్ ఛార్జీలు తదితర ఫీజులు లేకుండా భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వాలని, అదే విధంగా పేదల ఐ.యల్.సి.యస్. పథకం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేసినవారికి ఉచితంగా డ్రైనేజి కనెక్షన్లు ఇవ్వాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

52/52- జె.యన్.యన్.యు.ఆర్.యం. పథకంలో భాగంగా నగరపాలక సంస్థ గుర్తించిన ఇళ్ళులేని నిరుపేదలకు, అద్దెలకున్న వారందరికి ఇళ్ళ స్థలాలు కేటాయించుటకు, పక్కా గృహ నిర్మాణాలు చేపట్టుటకు నిర్ణీత కాల పరిమితిలో స్థలాలు, ఇళ్ళు కేటాయించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

53/53- నివాసాలు, నివాసేతర కట్టడాలకు కొత్తగా అసెస్ చేసి ఆస్థి పన్ను విధించు సందర్భంలోను, మరియు పాత అసెస్మెంట్లు రివైజ్ చేసే సందర్భంలోను 2001వ సంవత్సరం నోటిఫికేషన్ ప్రకారం మాత్రమే పరిగణలోనికి తీసుకొని ఆస్థి పన్ను విధించు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కునుకు రాజశేఖర్, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు-

54/54- పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లోనికి ప్రతిరోజు వచ్చిపోతున్న దాదాపు 2000 బస్సుల వలన నేషనల్ హైవే బైపాస్ రోడ్డులో ట్రాఫిక్ అంతరాయము కల్గుచున్నందున 2 టన్నల్ రోడ్లను JNNURM పథకం ద్వారా చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

55/55- విజయవాడ వన్‌టౌన్ వినాయకుని గుడి వద్ద నుండి రైల్వే లైన్ పైనుండి వచ్చిన ఫ్లై ఓవర్ కారణంగా ట్రాఫిక్‌కి అంతరాయం కల్గుచున్నది.

అందుచేత గోపాలకృష్ణయ్య రోడ్డు నుండి బస్ స్టేషన్‌కు వెళ్లు రహదారి మీదుగా ఫ్లై ఓవర్‌ను నిర్మాణం చేసి దానిని ప్రస్తుతం వున్న ఫ్లై ఓవర్‌లో కలుపుటకు మరియు ప్రస్తుతం ఉన్న ఫ్లై ఓవర్ నుండి బస్ స్టేషన్ దాటుతూ వేరొక ఫ్లై ఓవర్‌ను JNNURM పథకం ద్వారా అమలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

56/56- దుర్గాఘాట్ వద్ద NH-9పై ఫ్లై ఓవర్‌ను JNNURM పథకం ద్వారా అమలు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

57/57- కనకదుర్గ వారధికి షుమారు ఒక కిలో మీటరు దిగువలో ఒక చెక్ డామ్‌ను నిర్మాణం చేసి తద్వారా ఈ చెక్ డామ్ నుండి ప్రకాశం బ్యారేజి వరకు ఒక కృత్రిమ సరస్సుని తయారు చేయవలసినదిగానూ, నదీ గర్భములోని ఇసుక తీసిన చోట గుంటలలోపడి మరణాలు కలుగకుండా నిరోధించుటకు ఈ చెక్‌డామ్ ఉపయోగపడునని, సదరు చెక్ డామ్‌ను JNNURM పథకం ద్వారా అమలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

దినాంకం 04-04-2008 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

58/58- విజయవాడ నగరములో ప్రస్తుతము ప్రధాన సమస్యలలో ట్రాన్స్‌పోర్టేషన్ (ప్రయాణ సదుపాయము) సమస్య ఒకటిగా యున్నది. నగర జనాభా పెరుగుచున్నది. ట్రాఫిక్ సమస్య జటిలమవుతున్నది మరియు నగరము ప్రధానముగా కృష్ణానది నుండి ఏర్పడిన మూడు కాలువల (బందరు, రైవస్, ఏలూరు) పొడవునా అభివృద్ధి జరిగియున్నది. ఈ కాలువలు ఇరు ప్రక్కల అభివృద్ధి అయిన ప్రాంతములను కలుపుటకు కాలువలు అవరోధములుగా నిలిచినవి. ఇందువలన ఒకే నగరములో గల వివిధ ప్రాంతముల ప్రయాణ సదుపాయము (కనెక్టివిటి) దెబ్బతిని ఉన్నది. కావున ఈ సమస్యలను పరిష్కరించు నిమిత్తము తగు సూచనలు చేయుటకు కన్సెల్టింగ్ ఇంజనీరింగ్ సర్వీసెస్, న్యూఢిల్లీ వారికి సమగ్రముగా ట్రాన్స్‌పోర్టేషన్ మరియు ట్రాఫిక్ సమస్యలను పరిశీలించి నివేదిక సమర్పించుటకు అప్పగించటమైనది.

కన్సెల్టింగ్ ఇంజనీరింగ్ సర్వీసెస్, న్యూఢిల్లీ వారు నగరములోని ట్రాఫిక్‌ను, రహదారుల పరిస్థితులను, వాహనముల సాంద్రతను, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ మరియు విజయవాడ నగరములోని వివిధ ప్రాంతముల కనెక్టివిటి మొదలగు అంశములకు సంబంధించిన సర్వేలను చేపట్టి విశ్లేషణ చేసినారు. వారి విశ్లేషణ నందు నగరములోని వివిధ ప్రాంతములను కలుపుటకు దీర్ఘకాల ప్రయోజనములను ఆశించి ట్రాఫిక్ సమస్యను క్రమబద్దీకరించుటకు పలు ప్రదేశములలో బ్రిడ్జిలను, ఫ్లై ఓవరులను ప్రతిపాదించినారు. వారి ప్రతిపాదనలను పరిశీలించిన తరువాత ప్రధమ ప్రాధాన్యతలో పటమటలంకలో రామలింగేశ్వర నగర్ నందు బందరు కాలువ మీద 2 లైనుల బ్రిడ్జి నిర్మాణము అవసరమును గుర్తించటమైనది.

ఈ బ్రిడ్జి నిర్మాణము వలన రామలింగేశ్వర నగర్, ఈనాడు కాలనీలో నివశించు చాలా మంది మధ్య తరగతి మరియు దిగువ తరగతి ప్రజలు ప్రయోజనము పొందెదరు. ఈ ప్రాంతములకు సిటీలో గల మిగతా ప్రాంతములతో చక్కని ప్రయాణ సదుపాయములు ఏర్పడును. మరియు ఈ బ్రిడ్జి ప్రతిష్టాత్మక బి.ఆర్.టి.యస్. ప్రాజెక్టు రహదారికి దగ్గరలో ఉన్నది. కావున ఈ ప్రాంత ప్రజలకు బి.ఆర్.టి.యస్. సదుపాయము అందుబాటులోనికి వచ్చును. ఈ బ్రిడ్జి నిర్మాణము చేసిన యెడల చాలా ట్రాఫిక్‌ను బెంజి సర్కిల్ నుండి తప్పించవచ్చును.

పై ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని కౌన్సిలు వారు ది. 23-11-05న జరిగిన కౌన్సిలు సమావేశము నందు ఈ బ్రిడ్జి నిర్మాణము చేపట్టుటకు అనుమతి మంజూరు చేసియున్నారు.

కార్పోరేషన్ నందు తక్కువ సాంకేతిక సిబ్బంది లభ్యమగు కారణముగా ఈ బ్రిడ్జి నిర్మాణమునకై కార్పోరేషన్ వారు ఓపెన్ బిడ్ టెండర్‌ను టర్న్‌కి బేసిస్‌లో ది.30-11-1997న పిలిచినారు. కానీ ఎవరునూ టెండరు నందు పాల్గొనుటకు ముందుకు రాలేదు. కావున టెండరును 3 సార్లు (29-12-2007 నుండి 24-01-2008 వరకు, 24-01-2008 నుండి 15-02-2008 వరకు మరియు 15-02-2008 నుండి 05-03-2008 వరకు) పొడిగించటమైనది. చివరి పొడిగింపులో M/s Contec Syndicate Pvt., Ltd., Hyderabad వారు బిడ్ వేయుట జరిగినది. వారు రూ.4.851 కోట్లకు కోట్ చేసియున్నారు.

ది. 24-03-2008న సంప్రదింపులు జరుపగా వారు రూ.4.84 కోట్లకు తగ్గించి చేయుటకు మాత్రము ఒప్పుకొని యున్నారు. కోట్ చేసిన రేటు డిపార్టుమెంటు వారి ఇంటర్నల్ బెంచ్‌మార్క్ అంచనాలతో పోల్చిన 2.91% తక్కువకు కోట్ చేసినట్లు గమనించటమైనది.

2008-09 సంవత్సర బడ్జెటు నందు బ్రిడ్జిలు మరియు సబ్-వేల నిర్మాణము కొరకై రూ.10.00 కోట్లు కేటాయించినారు. కావున ఈ బ్రిడ్జి నిర్మాణమునకు రూ.5.08 కోట్ల అంచనాలతో చేపట్టుటకు పరిపాలనా అనుమతి మరియు రూ.4.84 కోట్లకు సదరు పనిని M/s.Contec Syndicate Pvt., Ltd., Hyderabad వారికి అప్పగించుటకు కౌన్సిలు వారి అనుమతి కోరడమైనది. (Rc.EEVI-9660/2007)

59/59- శ్రీ బి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, చీఫ్ ప్రమోటర్, పబ్లిక్ హెల్త్ మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారు తమ దరఖాస్తులో తాము ఫ్లాట్స్ నిర్మాణము కొరకు స్థలము సదుపాయము కొరకు సొసైటీగా ఏర్పడినట్లు తమ సొసైటీలో మొత్తము 23 సభ్యులు ఉన్నట్లు, తమ సొసైటీ చిన్న స్థలములో ప్లాటుల నిర్మాణము చేయుటకు నిర్ణయించినట్లు కృష్ణా జిల్లా కలెక్టరు గారికి స్థలము విషయమై దరఖాస్తు చేసుకొనగా వారు తమ సొసైటీ సభ్యులు ప్లాట్లు నిర్మాణము చేసుకొనుటకు స్థలము లేదని తెలిపినట్లు, విజయవాడ నగరపాలక సంస్థ వారు ఉద్యోగుల కొరకు వివిధ ప్రాంతాలలో ఇండ్ల స్థలాలు కేటాయించినట్లు, తమ సొసైటీ సభ్యులు కూడా ఫ్లాట్స్ నిర్మాణము కొరకు 1500 చ.గ.ల స్థలము కేటాయించవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది సదరు సొసైటీ వారు కోరిన విధముగా ఫ్లాట్స్ నిర్మాణము కొరకు కేటాయించుటకు కబేళా వద్ద విద్యాధరపురం, ఎన్.టి.ఎస్.నెం.6/1, బ్లాక్ నెం.1, రె.వార్డు నెం.13లో షుమారు 4452.77 చ.గ.లు స్థలము వున్నది. సదరు స్థలము సర్వే రికార్డుల ప్రకారము మునిసిపల్ పోరంబోకుగా వున్నది. సదరు స్థలము నగర శివార్లలో వున్నది మరియు ఫెన్సింగ్ చేయబడి వున్నది. సదరు స్థలమునకు 100 అడుగులు కబేళా రోడ్డు ద్వారా దారి వున్నది.

కావున పబ్లిక్ హెల్త్ మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారు తమ దరఖాస్తులో కోరిన విధముగా తమ సొసైటీ సభ్యులు ఫ్లాట్స్ నిర్మాణము కొరకు 1500 చ.గ.లు స్థలము, పైన తెలిపిన ఏరియాలో జిల్లా కలెక్టర్ గారు నిర్ణయించిన రేటు చెల్లించు పద్ధతిపై ప్రభుత్వము వారి ఆమోదమునకు లోబడి కేటాయించుటపై కార్పోరేషన్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-8402/2008)

60/60- డా॥ టి.మధు గారు తలుపు నెం.29-25-20 మరియు సూర్యారావు పేట నందలి వేమూరి వారి వీధిలో నివసించు వాస్తవ్యులు వారి అర్జీ నందు, వేమూరి వారి వీధిలో తలుపు నెం.29-25-49 నందు శ్రీ అన్నవరపు రామస్వామి గారు అనెడి ప్రముఖ వయోలిన్ విధ్వాంసులు ఎప్పటి నుండో నివసించుచూ ఎంతో మందికి విద్యా దానము చేసియున్నారనియు, సంగీత కళ యందు వీరి కృషికి గుర్తింపుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మరియు ప్రైయివేటు, పీటముల వారు 1. జాతీయ సంగీత నాటక అకాడమి, 2. రాష్ట్ర సంగీత అకాడమి మొదలగు అవార్డులను 1) వయోలిన్ కళా కౌముది, 2) సప్తగిరి సంగీత విద్వాన్ మణి మొదలగు బిరుదులతో సత్కరించి యున్నారనియు తెలిపియున్నారు.

శ్రీ అన్నవరపు రామస్వామి గారు గత 60 సంవత్సరములుగా ఈ వీధి నందు నివసించుచున్నందున అది విజయవాడ నగరమునకు గర్వకారణముగా భావించి సదరు వేమూరి వారి వీధికి శ్రీ అన్నవరపు రామస్వామి గారి వీధిగా నామకరణము చేయవలసినదిగా కోరియున్నారు. ప్రస్తుతము సదరు వీధిని వేమూరి వీధిగా పిలువబడుచున్నది.

కావున సదరు వీధి నందలి నివాసితుల అభిప్రాయము మేరకు సూర్యారావు పేట నందలి, వేమూరి వారి వీధిని శ్రీ అన్నవరపు రామస్వామి గారి వీధిగా నామకరణము చేయు విషయములో కార్పోరేషన్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-14931/08).

61/61- స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశ మాజీ ఉప ప్రధాని, భారత జాతి రత్న, డా॥ బాబూ జగజ్జీవన్ రామ్ గారి కాంస్య విగ్రహం 18వ డివిజన్ నందలి శిఖామణి సెంటర్ నందు జగ్‌బాబు సమత కల్చరల్ అసోసియేషన్ వారిచే ప్రతిష్టించుట కొరకు 18వ డివిజన్ కార్పోరేటర్ గారు శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్ గారు ప్రతిపాదించి యున్నారు. అందుపై కార్పోరేషన్ వారి తీర్మానము నెం.13, తేది: 28-04-2007 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరియున్నారు.

అందుపై, శిఖామణి సెంటర్ నందు డా॥ బాబూ జగజ్జీవన్ రామ్ గారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయుటపై తమకు ఎటువంటి అభ్యంతరము లేదని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు, వి.జి.టి.ఎం. ఉడా వారు మరియు అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్, ఆపరేషన్, ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్., మొగల్‌రాజపురం, విజయవాడ వారు తెలిపియున్నారు.

మరియు డా॥ బాబూ జగజ్జీవన్ రామ్ గారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించిన రోడ్డు మున్సిపల్ కార్పోరేషన్ వారి రోడ్డు అయి వున్నది.

పై విషయము నందు తగు నిర్ణయము తీసుకొను నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి7-96073/2007).

62/62- కేంద్ర ప్రభుత్వం వారి జవహర్ లాల్ నెహ్రూ అర్బన్ రెన్యువల్ మిషన్ (JNNURM) పథకము ద్వారా ఆర్థిక సహకారము పొందుటకుగాను విజయవాడ సిటీ డెవలప్‌మెంట్ ప్లాన్ (CDP) ను రూ.7,300 కోట్లకు తయారు చేయడమైనది. ఈ సిటీ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను కౌన్సిల్ రిజల్యూషన్ నెం.951, తేది:8-3-2006లో ఆమోదించుట జరిగినది. కేంద్ర ప్రభుత్వము వారు ఈ సిటీ డెవలప్‌మెంట్ ప్లాన్‌ని ఆమోదించినారు. మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములతో MOA పై సంతకము చేయుట జరిగినది.

JNNURM గైడ్ లైన్స్ ప్రకారం మంచినీటి సరఫరా, సీవరేజి, స్టార్మ్ వాటర్ డ్రైయిన్లు, BRTS పథకములకు మరియు BSUP పథకము క్రింద స్లమ్ ఏరియాలు అభివృద్ధి చేయుటకు మరియు బుడమేరు, కృష్ణా నది వరద బాధితులకు 15,000, సర్కిల్-1 ఏరియాలో 6,752 వసతి గృహములు నిర్మించుటకు మరియు VAMBAY వసతి గృహములను రిపేర్లు చేయుటకు DPR లు తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వం వారి ద్వారా కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించడమైనది. కేంద్ర ప్రభుత్వము వారు Annexure లో సూచించిన DPRలకు ఆమోదం తెలిపియున్నారు. రాష్ట్ర ప్రభుత్వము వారు పరిపాలనామోదం తెలిపియున్నారు. ఈ పథకముల క్రింద చేపట్టబడిన పనుల పురోగతిని, ఖర్చును మరియు అమలుపరచిన రిఫార్మ్ అజెండాను సమాచారం నిమిత్తం మరియు రికార్డు కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(ఆర్.సి.నెం.10196/JNNURM / 2006)

<u>విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు</u>

...

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

63/63- నగరంలో ఇళ్ళు లేని వారి కోసం ఎన్యూమరేషన్ పూర్తయి నెలలు గడుస్తోంది. ఇంత వరకు ఫోటోలు తీసే కార్యక్రమం కొన్ని డివిజన్లలో పూర్తి కాలేదు. కావున వెంటనే పూర్తి కాని డివిజన్లలో ఫోటోలు తీసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుచున్నాను.

64/64- వార్డు కమిటీల పని విధానాన్ని గతంలో నిర్వహించిన మాదిరిగా నిర్వహణ వుండేట్లు కమిటీలకు తగు వసతి సమకూర్చేట్లు తగు చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుచున్నాను.

65/65-నగరంలోని నోటిఫైడ్ స్లమ్ ఏరియాలలో వున్న కమ్యూనిటీ హాల్స్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుచున్నాను.

శ్రీ నూకల నాగేశ్వరరావు, 39వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

66/66- 39వ డివిజన్ నందు గల రజక పేట యు.పి.ప్రైమరీ స్కూల్ ఒకప్పుడు 200 మంది పిల్లలు చదువుకొనుచుండెడివారు. ఈ రోజు ఆ స్కూల్ నందు షుమారు 50 మంది పిల్లలు కూడా రావడం లేదు. కేవలం ఈ ప్రాంతము కమర్షియల్ ఏరియా అవడంవలన ఈ చిన్న పిల్లలు ట్రాఫిక్ నందు స్కూల్‌కు రావటానికి ఇబ్బంది పడుచున్నారు.

కావున ఈ రజకపేట స్కూలును పేద బడుగు వర్గాల ప్రాంతమునందు అయితే స్కూలు మంచి అభివృద్ధిలో నడుచును. కనుక ఈ స్కూలును రాబోవు స్కూలు కాలంలో షిఫ్ట్ చేయవలసినదిగా కోరుతున్నాను.

ఈ స్కూల్ నందు షాపింగ్ కాంప్లెక్స్ కట్టినచో కార్పోరేషన్‌కు గట్టి ఆదాయము వచ్చును. కావున షాపింగ్ కాంప్లెక్స్ కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(లోగడ 78/930, తేది.02-03-2006 నందు ఆఫీసు రిమార్కులతో పెండింగ్‌లో ఉన్నది. డిప్యూటీ ఎడ్యూకేషనల్ ఆఫీసరు గారు ఈ స్కూలును ఇన్‌స్పెక్షన్ చేసి రోజుకు కేవలం 50 మంది మాత్రమే వచ్చుచున్నారు అని తెలియజేసియున్నారు).

67/67- లో-బ్రిడ్జి నుంచి వినాయక గుడి వరకు గల కెనాల్ రోడ్డు కృంగిపోయినది. చాలా ప్రాంతములో డ్యామెజ్ అయినది. ఏ రోజునైనా ప్రమాదము జరగవచ్చును. కనుక వెంటనే జె.యన్.యన్.యు.ఆర్.యం. నిధులతో కాని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కాని రోడ్డు వైడనింగ్ చేయవలసినదిగా కోరుతున్నాను. ఈ రోడ్డు నందు యస్.వి.ల్యాంప్‌లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి అఫ్రీన్ సుల్తానా, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

68/68- 20వ డివిజన్ నందు నిర్మించబడుచున్న ఉర్దూ హై స్కూల్‌కి టాయిలెట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

69/69- 20వ డివిజన్ నందు అన్నదాన సమాజము రోడ్డు నందు గల విజయా డైరీ వెనుక నుండి సులభా కాంప్లెక్స్ వెనుక భాగం వరకు గ్రీనరి మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

70/70- 31వ డివిజన్ పరిధిలోని అప్ యార్డు రైల్వే క్వార్టర్స్ వెనుక బాగమున గత 50 సం.ముల నుండి నివాసముంటున్న ఇళ్ళను రైల్వే అధికారులు తొలగించుటకుగాను ది.16-06-2007న ప్రయత్నించగా, అన్ని పార్టీల ఉన్నత ప్రజా ప్రతినిధులతో, స్థానిక ప్రజలు అడ్డుకోవడం జరిగినది. ఆ సందర్భములో సదరు ఆక్రమిత నివాసితులకు జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. స్కీము ద్వారా ప్రత్యామ్నాయ ఇళ్ళు నిర్మించి కేటాయించుటకుగాను ఒక సంవత్సరము గడువు అనగా ది.16-06-2008 వరకు కోరుతూ రైల్వే డివిజనల్ మేనేజర్ గార్కి గౌరవ ప్రజా ప్రతినిధుల సంతకములతో కూడిన లెటర్ ఇవ్వడం జరిగినది.

కావున, సదరు రైల్వే క్వార్టర్స్ వెనుక ప్రాంతమున నివసిస్తున్న షుమారు 150 నిరుపేద కుటుంబాలకు జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. స్కీము ద్వారా నిర్మిస్తున్న ఇళ్ళు పూర్తయి కేటాయించే వరకు, వారి ఇళ్ళను కూల్చరాదని రైల్వే వారిని కోరు నిమిత్తము ప్రతిపాదించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

...

71/71

- విజయవాడ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించిన కౌన్సిల్ వారి యొక్క తీర్మానములపై ప్రభుత్వము వారి నుండి వచ్చిన జీ.ఓ.లు, మెమోలు మరియు లేఖలు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

| వ.నెం. | కార్పోరేషన్ తీర్మానము నెం. | విషయము | ప్రభుత్వము వారి మెమో / జీ.ఓ. నెం. | రికార్డు చేయబడిన తీర్మానము నెం. |
|---|---|---|---|---|
| 1. | సి.ఆర్.నెం.532, 533, ది. 8.2.07 | నగరములోని వివిధ ప్రాంతాలలో పునరావాసం కల్పించిన ఆక్రమణదారులకు రిజిస్ట్రేషన్స్ చేయుట గురించి. | మెమో నెం. 14160/కె2/2007-4, ది. 5.2.08. | -- |
| 2. | సి.ఆర్. నెం. 296, ది. 7.10.06 | నగరములోని అన్ని ఇండ్లకు డోరు నెంబర్లు శాస్త్రీయ పద్ధతిలో వేయుట గురించి. | జీ.ఓ.ఆర్.టి. నెం. 78, ది. 17.1.08. | -- |
| 3. | సి.ఆర్. నెం. 215, ది. 26.10.07 | ఇంటర్నేషనల్ కబడ్డీ ప్లేయర్ కె.శ్వేతకు 350 చ.గ.లు ఇంటి స్థలము కేటాయించుట. | మెమో నెం. 748/కె2/2008-1, ది. 25.2.08. ప్రతిపాదన తిరస్కరించినారు. | -- |
| 4. | సి.ఆర్. నెం. 381, ది. 25.8.07 | వెటర్నరీ కాలనీ యందు (ELRS) వాటర్ ట్యాంక్ నిర్మించిన ప్రయివేట్ స్థలమునకు బదులు ఎల్.పి. సైట్ బదలాయించుట గురించి. | జీ.ఓ.ఆర్.టి. నెం. 219, ది. 14.7.2008. ఆమోదించినారు. | -- |
| 5. | సి.ఆర్. నెం. 638, ది. 23.3.07 మరియు 40/2.5.07 | రాణీగారితోటలో ఒరిజినల్ ఎలాట్‌దారులకు రూ. 30/-లు చొప్పున, కొనుగోలు దారులకు రూ. 50/-లు చొప్పున రిజిస్ట్రేషన్ రేటు నిర్ణయించ కోరుట గురించి. | జీ.ఓ.యం.యస్. నెం. 1567 (రెవెన్యూ), ది. 20.12.07 నందు ఒరిజినల్ ఎలాట్దారునకు రూ. 30/-లు, కొనుగోలుదారునకు రూ.100/-లు ఆమోదించినారు. | -- |
| 6. | సి.ఆర్. నెం. 288, ది. 28.12.07 | వి.యం.సి. లిమిట్స్ ఎక్స్‌టెన్షన్ చేయుటకు సూత్రప్రాయంగా అంగీకరిస్తూ 15 పంచాయతీల కాలపరిమితి పూర్తి అయిన తరువాత విలీనము చేయుట గురించి. | మెమో నెం. 2716/కె2/2008, ది. 13.2.08 గల ప్రభుత్వము వారు వివరములు కోరియున్నారు. | -- |

మరియు పైన వివరించబడిన ప్రభుత్వము వారి నుండి వచ్చిన జీ.ఓ.లు , మెమోలు రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.జి1-56391/2007)

సూచిక:- (పై వివరించబడిన జీ.ఓ.లు, మెమోలు మరియు లేఖలు ది. 4.4.2008న జరుగు కౌన్సిల్ సమావేశపు ఎజెండాలోని 7వ ప్రశ్న యొక్క సమాధానము నకు అనుబంధము నందు పొందుపరచడమైనది. ).

72/72- విజయవాడ నగరపాలక సంస్థ స్కూళ్లలో ఖాళీగా వున్న 303 టీచర్ల పోస్టులకుగాను జిల్లా పరిషత్ స్కూళ్లలో పనిచేస్తున్న 222 మంది టీచర్లు మన కార్పొరేషన్‌నకు బదిలీ కోరుచూ చేసికొన్న దరఖాస్తులను కౌన్సిల్ వారి తీర్మానములతో ప్రభుత్వమునకు సిఫార్సు చేయడమైనది.

సదరు దరఖాస్తులను ప్రభుత్వము వారు పరిశీలించి అందులోని 50 మంది టీచర్లను మన కార్పొరేషన్‌నకు క్రింద పేర్కొనబడిన జి.ఓ.ల ప్రకారము బదిలీ చేసియున్నారు.

| | | | |
|---|---|---|---|
| 1. | జి.ఓ.ఆర్.టి. నెం.254<br>ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్. | తేది: 2-03-07 | 16 మంది |
| 2. | జి.ఓ.ఆర్.టి. నెం.634<br>ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్. | తేది: 23-05-07 | 6 మంది |
| 3. | జి.ఓ.ఆర్.టి. నెం.932 ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్ (ప్రొసీడింగ్స్ నెం.10899/2007/ ఎఫ్.1, తేది: 31-05-2007 సి.డి.ఎం.ఏ.) | తేది: 19-08-06 | 22 మంది |
| 4. | జి.ఓ.ఆర్.టి. నెం.822<br>ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్. | తేది: 30-06-07 | 1 |
| 5. | జి.ఓ.ఆర్.టి. నెం.688<br>ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్. | తేది: 31-05-07 | 1 |
| 6. | జి.ఓ.ఆర్.టి. నెం.549<br>ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్. | తేది: 3-05-07 | 1 |
| 7. | జి.ఓ.ఆర్.టి. నెం.687<br>ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్. | తేది: 31-05-07 | 1 |
| 8. | జి.ఓ.ఆర్.టి. నెం.693<br>ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్. | తేది: 31-05-07 | 1 |
| 9. | జి.ఓ.ఆర్.టి. నెం.554<br>ఎం.ఏ. అండ్ యు.డి. డిపార్టుమెంట్. | తేది: 03-05-07 | 1 |
| | | మొత్తము : | 50 మంది |

సదరు 50 మంది టీచర్లు మన కార్పొరేషన్ స్కూళ్లలో తమ విధులను నిర్వహిస్తున్నారు. సదరు జి.ఓ.లను రికార్డు చేయుటకు కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-35968/2003).

(పై వివరించబడిన జి.ఓ.లు ది.04-04-2008న జరుగు కౌన్సిల్ సమావేశపు ఎజెండాలోని 7వ ప్రశ్న యొక్క సమాధానమునకు అనుబంధము నందు పొందుపర్చబడమైనది).

73/73- విజయవాడ నగరపాలక సంస్థ మ్యుటేషన్ ఫీజులు వసూలుచేయు విషయము నందు ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన జి.ఓ.ఎం.ఎస్. నెం.510, తేది: 24-04-2007ను రికార్డుచేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎ7-125/2007).

(పై వివరించబడిన జి.ఓ. ది.04-04-2008న జరుగు కౌన్సిల్ సమావేశపు ఎజెండాలోని 7వ ప్రశ్న యొక్క సమాధానమునకు అనుబంధము నందు పొందుపర్చడమైనది).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

ది.04-04-2008 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సభ్యుల హాజరు

1. శ్రీమతి మల్లిక బేగం,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీమతి అన్నే ప్రసన్న,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీమతి కోనేరు రమాదేవి
11. శ్రీ పొట్లూరి శివసాయి ప్రసాద్
12. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
13. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
14. శ్రీమతి కోగంటి విమలకుమారి
15. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
16. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
17. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
18. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
19. శ్రీమతి కాజా సరోజ
20. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
21. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
22. శ్రీ అడపా శేషగిరి
23. శ్రీ కాశీనాథ్ దోనేపూడి
24. శ్రీ కోరాడ రామ్మోహన రావు
25. శ్రీ యలకల చలపతి రావు
26. శ్రీ ఖాదర్
27. శ్రీ పత్తి నాగేశ్వర రావు
28. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
29. శ్రీ తాజ్‌నోత్ దాసు
30. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
31. శ్రీమతి కోళ్ళ సుధారాణి
32. శ్రీ షేక్ కరీముల్లా
33. శ్రీమతి సుకమంచి శైలజ
34. శ్రీమతి చిలకా సలోమి
35. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
36. శ్రీ బోయి సత్యబాబు
37. శ్రీ మహదేవు అప్పాజీరావు
38. శ్రీ నూకల నాగేశ్వర రావు
39. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
40. శ్రీ కునుకు రాజశేఖర్
41. శ్రీమతి వీరమాచినేని లలిత
42. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
43. శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి
44. శ్రీ సామంతపూడి నరసరాజు
45. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
46. శ్రీ మీసాల రాజేశ్వర రావు
47. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
48. శ్రీ ఎరుబోతు రమణారావు
49. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
50. శ్రీ గోగుల రమణారావు
51. శ్రీ చిగురుపాటి బాబూరావు
52. శ్రీ బి.హెచ్.యస్.వి.జానారెడ్డి
53. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
54. శ్రీమతి మురిపాల సత్యవతి
55. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

1. శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ.,
   పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు.

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ కోరాడ విజయ కుమార్
2. శ్రీమతి చలపాటి లలితాదేవి
3. శ్రీమతి కడియం చారమ్మ
4. శ్రీ మునీర్ అహ్మద్

సభకు మేయరు గారు శ్రీమతి మల్లిక బేగం అధ్యక్షత వహించినారు.

సంతాప తీర్మానము :-

విజయవాడ మున్సిపల్ కౌన్సిలర్‌గా (1964 మరియు 1969) రెండుసార్లు కౌన్సిలర్‌గా ఎన్నికైన శ్రీ పేటేటి రాజారావు గారు ది.17-02-2008న స్వర్గస్తులైనారు. వారి మృతిపట్ల ఈ కౌన్సిల్ వారు తీవ్ర దిగ్భ్రాంతి చెందుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూతీర్మానించడమైనది.

**1/1** – ధృవపర్చుచూ, ది.**04-02-08**న జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానము నెం.**33/362**వ అంశమునకు సంబంధించిన తీర్మానమును ఈ క్రింది విధముగా –

''తెల్ల రేషన్ కార్డు వున్న వారికి రూ.**40/-**లు మాత్రమే అని సవరించడమైనది.''

**2/2** – ప్రశ్నలు – జవాబులు

**3/3** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా; శ్రీ సి.హెచ్.బాబూరావు, **55**వ వార్డు మెంబర్ గారు మరియు శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గార్లు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u> : ''**3/3**వ అంశముపై అనేక అవకతవకలు వచ్చినట్లు ఆరోపణలు వున్నందున, దీనిపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కోరుచూ సవరణ తీర్మానము చేయడమైనది (ఫ్లోర్ లీడర్లతో)''.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణకు అనుకూలముగా **24** మంది సభ్యులు, వ్యతిరేకముగా **28** మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున, పై సవరణ తీర్మానము వీగిపోయినదనియూ, ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు ప్రకటించినారు.

**4/4** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**5/5** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ.(ఎం). సభ్యులు మరింత లోతైన చర్చ జరుపుటకు వాయిదా కోరి, తమ నిరసనను రికార్డు చేయవలసినదిగా కోరినారు.

**6/6** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**7/7**– వాయిదా వేయడమైనది.

(1) పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా; శ్రీ పత్తి నాగేశ్వర రావు, **28**వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u> :

'' **7/7**వ అంశములో పటమట గురునానక్ రోడ్డు నుండి పంట కాలువ రోడ్డు వరకు ఫన్ టైమ్స్ క్లబ్‌నకు ప్రక్కగా మాస్టరు ప్లానులో ప్రతిపాదించబడియున్న **80** అడుగుల వెడల్పుకు, మన కార్పోరేషన్ వారు శ్రీ మల్లినేని వెంకటేశ్వర రావు మరియు **8** మంది వద్ద నుండి తీసుకొన్న స్థలము **1560** చదరపు గజముల స్థలముకు బదులుగా, ఆఫీసు వారు సూచించిన మన కార్పోరేషన్ స్థలము ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను''.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణకు అనుకూలముగా **17** మంది సభ్యులు, వ్యతిరేకముగా **15** మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున, పై సవరణ తీర్మానము ఆమోదించబడినదనియూ, ప్రతిపాదిత తీర్మానము వీగిపోయినదనియూ సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు ప్రకటించినారు.

(2) పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీ సి.హెచ్.బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా; శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబర్ గారు బలపర్చినారు.

సవరణ తీర్మానము :

'' సదరు అంశములోని రోడ్డు వివాదముపై మేయరు, పాలకపక్ష స్థాయీ సంఘ సభ్యులపై ఆరోపణలపై తగు విచారణను ప్రభుత్వము చేపట్టాలని, విచారణ జరిపిన అనంతరము వాస్తవాల ఆధారంగా ఈ అంశముపై తగు నిర్ణయము గైకొనాలని నిర్ణయించడమైనది''.

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణకు అనుకూలాలముగా 8 మంది సభ్యులు, వ్యతిరేకముగా 15 మంది సభ్యులు ఓటు చేసినారు.

కావున, పై సవరణ తీర్మానము వీగిపోయినదని సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు ప్రకటించినారు.

పై రెండు సవరణ తీర్మానాల దృష్ట్యా, శ్రీ ఎరుబోతు రమణా రావు గారిచే ప్రవేశపెట్టబడిన మొదటి సవరణ తీర్మానము ఆమోదించబడినదని సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు ప్రకటించినారు.

8/8- ట్రేడ్ లైసెన్స్ ఫీజును ప్రస్తుతం వున్న రేట్లపై 10% మాత్రమే పెంపుదల చేయవలసినదిగాను, మరియు వృత్తి పనివారల నుండి ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వసూలు చేయరాదని తీర్మానించడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ.(ఎం) సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ సభ నుండి వాకౌట్ చేసినారు.

9/9 - ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

10/10- ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

11/11- వాయిదా వేయడమైనది.

12/12- జర్నలిస్టులకు, ఫోటోగ్రాఫర్లకు ఇండ్ల స్థలములు కేటాయించుటకు నిర్ణయిస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

13/13- ఆంధ్రా హాస్పిటల్ వారికి సి.వి.ఆర్. స్కూలు ఆవరణ యందు కేటాయించిన 700 చ. గ.ల ఖాళీ స్థలము యొక్క లీజు కాలము 25 సం.ములు పొడిగించుచూ, క్యాన్సర్ హాస్పిటల్ యొక్క స్థలము లీజును, ప్రతి 3 సం.ములకు ఒకసారి 33 1/3% నుండి 10% కు తగ్గించుచూ తీర్మానించడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ.(ఎం) సభ్యులు తమ నిరసనను రికార్డు చేయవలసినదిగాకోరినారు.

14/14- రికార్డు చేయడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ.(ఎం) సభ్యులు తమ నిరసనను రికార్డు చేయవలసినదిగాకోరినారు.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.08-04-2008 మంగళవారము ఉదయం గం.10.30ని॥లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

★★★

ది.08-04-2008 ఉదయం గం.10.30ని॥లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ హాజరైనారు.

1. శ్రీ వెంకట సత్యనారాయణ, 2. శ్రీమతి తాడి శకుంతల, 3. శ్రీమతి అఫ్రీన్ సుల్తానా,
4. శ్రీమతి టి.డి.వి.నాగలక్ష్మి, 5. శ్రీ దోనేపూడి శంకర్, 6. శ్రీ ఎ.వి.కిరణ్ కుమార్
మరియు 7. శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి.

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u> : శ్రీ షేక్ నాసర్ వలి, ఎం.ఎల్.ఏ., ఎక్స్-అఫిషియో సభ్యుల మినహా మిగిలిన సభ్యులు హాజరు కాలేదు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u> : శ్రీ యస్.రామ్మోహన రావు మరియు శ్రీమతి సి.హెచ్.లలితా దేవి కో-ఆప్టెడ్ సభ్యులు హాజరు కాలేదు.

సభకు మేయరు గారు శ్రీమతి మల్లిక బేగం అధ్యక్షత వహించినారు.

**15/15**- రికార్డు చేయడమైనది.
**16/16**- రికార్డు చేయడమైనది.
**17/17**- రికార్డు చేయడమైనది.

**18/18**- పాత పద్ధతినే కొనసాగించవలసినదిగా తీర్మానించడమైనది.

**19/19**- ప్రతిపాదన ఆమోదించడమైనది.
**20/20**- ప్రతిపాదన ఆమోదించడమైనది.

**21/21**- ప్రతిపాదన ఆమోదించడమైనది.
పై అంశము నందు సి.పి.ఐ. సభ్యులు, సి.పి.ఐ.(ఎం) సభ్యులు మరియు టి.డి.పి. సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ, సభ నుండి వాకౌట్ చేసినారు.

**22/22**- ప్రతిపాదన ఆమోదించడమైనది.

**23/23**- ప్రతి డివిజన్‌కు 5 ఎస్.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**24/24**- ప్రతిపాదన ఆమోదించడమైనది.

**25/25**- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**26/26**- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**27/27**- రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**28/28**- ప్రతిపాదన ఆమోదించడమైనది.
**29/29**- ప్రతిపాదన ఆమోదించడమైనది.

**30/30**- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**31/31**- ప్రతిపాదన ఆమోదించడమైనది.
**32/32**- ప్రతిపాదన ఆమోదించడమైనది.

**33/33**- ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**34/34**- ప్రతిపాదన ఆమోదించడమైనది.
**35/35**- ప్రతిపాదన ఆమోదించడమైనది.
**36/36**- ప్రతిపాదన ఆమోదించడమైనది.

**37/37-** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**38/38-** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**39/39-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**40/40-** నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.
**41/41-** నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**42/42-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**43/43-** రోజుకు రెండుసార్లు మస్తరు విధానమును కొనసాగించవలసినదిగా తీర్మానించడమైనది.

**44/44-** జి.ఓ.ఆర్.టి. నెం.**2501**, తేది: **13-07-06** ప్రకారము ది.**01-04-2008** నుండి వేతనాలు అమలుపర్చుటకు తీర్మానించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.**09-04-2008** బుధవారము మధ్యాహ్నము గం.**2.00** లకు వాయిదా వేసినట్లు సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

★★★

ది.**09-04-2008** మధ్యాహ్నము గం.**2.00**లకు కొనసాగించిన సాధారణ సర్వ సభ్య సమావేశమునకు ఈ క్రింది సభ్యులు మినహా మిగిలిన సభ్యులందరూ హాజరైనారు.

**1.** శ్రీ వెంకట సత్యనారాయణ, **2.** శ్రీ ముసునూరి సుబ్బారావు, **3.** శ్రీమతి తాడి శకుంతల, **4.** శ్రీమతి కె. విమల కుమారి, **5.** శ్రీ బి. అప్పల నాయుడు, **6.** శ్రీ దాసరి దాస్ ప్రకాష్, **7.** శ్రీ ఎం.వి.నరసింహరావు, **8.** శ్రీ బుద్దా జగన్నాధం, **9.** శ్రీమతి కె.సుధారాణి, **10.** శ్రీ షేక్ కరిముల్లా, **11.** శ్రీ యం.అప్పాజీరావు, **12.** శ్రీమతి డి.వి.మహాలక్ష్మి, **13.** శ్రీమతి టి.డి.వి.నాగలక్ష్మి, **14.** శ్రీ డి.శంకర్, **15.** శ్రీ ఎ.వి.కిరణ్ కుమార్, **16.** శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి మరియు **17.** శ్రీమతి యం.సత్యవతి.

<u>ఎక్స్-అఫిషియో సభ్యులు</u> : నలుగురు ఎక్స్-అఫిషియో సభ్యులు హాజరు కాలేదు.

<u>కో-ఆప్టెడ్ సభ్యులు</u> : శ్రీ యస్.రామ్మోహన రావు, కో-ఆప్టెడ్ సభ్యులు మినహా మిగిలిన సభ్యులు హాజరు కాలేదు.

సభకు మేయరు గారు శ్రీమతి మల్లిక బేగం అధ్యక్షత వహించినారు.

**45/45-** జి.ఓ.లు మార్పు జరిగినందున, ఈ అంశముపై తీర్మానము అవసరము లేదని భావించడమైనది. పై అంశము నందు సి.పి.ఐ.(ఎం) సభ్యులు తమ నిరసనను రికార్డు చేయవలసినదిగా కోరినారు.

**46/46-** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**47/47-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**48/48-** ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**49/49-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**50/50-** నిబంధనలు ప్రకారము ది.**01-04-08** నుండి అమలు అగునట్లు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**51/51–** ది.29-03-2006నాటి కౌన్సిల్ తీర్మానము నెం.65/1019 ప్రకారము ఇంటి పన్ను 6 నెలలకు రూ.400/-లలోపు వున్నటువంటి ఇళ్ళకు రూ.1,000/-లు డిపాజిట్ నిర్ణయిస్తూ, రోడ్డు కటింగ్ ఛార్జీలను యధాతదంగా వసూలు చేయవలసినదిగాను, ఐ.ఎల్.సి.ఎస్., పథకము ద్వారా తీసుకొన్న లబ్ధిదారులకు ఏ విధమైన రుసుము వసూలు చేయకుండా, కనెక్షన్ ఇవ్వవలసినదిగా తీర్మానించడమైనది.

**52/52–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**53/53–** ప్రతిపాదన ఆమోదించుచూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

**54/54–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**55/55–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**56/56–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**57/57–** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**58/58–** ఆఫీసు సూచన ఆమోదించడమైనది.
**59/59–** ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**60/60–** వేమూరి వారి వీధిగా కొనసాగించవలసినదిగాను, శ్రీ అన్నవరపు రామస్వామి వారి పేరున నామకరణము చేయుటకు నగరములో ముఖ్యమైన వీధులు, సెంటర్లు (కూడళ్ళు), పేర్లు లేని వాటిని ఆఫీసు వారిని సూచించవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**61/61–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**62/62–** రికార్డు చేయడమైనది.

**63/63–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**64/64–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**65/65–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**66/66–** వాయిదా వేస్తూ, పెండింగ్‌లో వున్న ఆఫీసు వారి రిమార్కులను తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**67/67–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**68/68–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**69/69–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**70/70–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**71/71–** సదరు ఆఫీసు వారు సూచించిన ప్రతిపాదన యందు –
**1, 2, 4** మరియు **5**వ అంశములను రికార్డు చేయడమైనది.
**3**వ అంశము పునః పరిశీలన నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది.
**6**వ అంశము తదుపరి సర్వ సభ్య సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**72/72–** రికార్డు చేయడమైనది.

**73/73–** పునః పరిశీలన చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు రాత్రి గం.7.45 ని॥లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) మల్లిక బేగం,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.